
8వ పేజీలో...

## రాబోయే వ్యవసాయ సీజన్‌కి సత్తుపల్లికి..
# గోదావరి జలాలు

సత్తుపల్లి ట్రంకు ద్వారా లక్ష50 వేల,ఎకరాల భూమికి సాగునీరు

వేగవంతంగా యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేయాలి

టన్నెల్ పనులను ఉమ్మడి జిల్లాల కలెక్టర్లలతో కలిసి పరిశీలించిన,మంత్రి తుమ్మల

సత్తుపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త

వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి సత్తుపల్లి ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకొచ్చే లక్ష్యంతో కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ సహకార

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త



గురువారం 23, ఏప్రిల్ 2026 16 పేజీలు



## పోటు రంగారావుని విచారించిన
# ఎన్ఐఏ అధికారులు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త 2లో...





2వ పేజీలో...

## ప్రతిపక్షాల విమర్శల్లో వాస్తవం లేదు : మంత్రి పొంగులేటి

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో అర్థం లేదని, ఈ ప్రభుత్వం ఏ ఒక్క పథకాన్ని నిలిపివేసిందో వారు






























# ప్రతిపక్షాల విమర్శల్లో వాస్తవం లేదు : మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి..



సమాధానం చెప్పాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధ వారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో నగరం 1, 59, 60 డివిజన్లకు చెందిన 27 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, గత ప్రభుత్వంలో ప్రారంభించిన మంచి పథకాలను కొనసాగిస్తూనే.. కొత్తగా ఆరు గ్యారంటీల హామీలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

**గడప వద్దకే సంక్షేమం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ ఫలాలను నేరుగా పేదల గడప వద్దకే చేరుస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.2 లక్షల రుణమాఫీ వంటి కీలక నిర్ణయాలతో ప్రజలకు అండగా ఉంటున్నామన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను మోసం చేసిందని, తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందిస్తోందని చెప్పారు.

**రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు**

ఇళ్ల నిర్మాణ విషయంలో గత ప్రభుత్వం పేదలకు కేవలం అబద్ధపు హామీలే ఇచ్చిందని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం తొలి దశలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, త్వరలోనే రెండో విడత ప్రక్రియ ప్రారంభిస్తామని వెల్లడించారు. రాజకీయాలు, పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

**విద్య, వైద్యానికి అత్యున్నత ప్రాధాన్యం**

ప్రభుత్వం విద్య, ఆరోగ్య రంగాలకు పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నామని మంత్రి వివరించారు. విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు గుర్తుచేశారు. ఇటీవల ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాలకు తగిన సమాధానం చెప్పారని, ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ , ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ జయచందర్ , ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పోటు రంగారావుని విచారించిన ఎన్ఐఎ అధికారులు

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ రాష్ట్ర కార్యదర్శి, ఆ పార్టీ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి పోటు రంగారావును జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు బుధవారం ఖమ్మం లోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో విచారించారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మంలోనీ మాస్ లైన్ పార్టీ కార్యాలయానికి వచ్చిన ఎన్ఐఏ అధికారులు పోటు రంగారావును ప్రత్యేక గదిలో సుమారు రెండున్నర గంటల పాటు విచారించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పోట్ రంగారావు మాట్లాడారు. తనను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు విచారించిన తీరును వివరించారు. గాదె ఇన్నయ్య తనకు సంబంధించిన వాట్సాప్ మెసేజ్లు వీడియో సందేశాలు గురించి ఆరా తీశారని అంతేకాకుండా మావోయిస్టు పార్టీకి చెందిన కొంతమంది నాయకుల పేర్లు చెప్పి వారితో తనకున్న సంబంధాలను, పరిచయాల గురించి తెలుసుకున్నారు.

అంతే కాకుండా మావోయిస్టు పార్టీకి సంబంధించిన డాక్యుమెంట్లు కరపత్రాలు మీకు ఎలా అందుతున్నాయని వాటికి సంబంధించిన వివరాలు మీ దగ్గర ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారని అన్నారు.

అంతేకాకుండా లొంగిపోతున్న మావోయిస్టుల వైఖరి పట్ల మీ అభిప్రాయం ఏమిటని అడిగారన్నారు. అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పానని ఇన్నయ్య కూతురు వివాహానికి కూడా మీకు కార్డు పంపారు కదా మీరు హాజరయ్యారా అని అధికారులు ప్రశ్నించారని అన్నారు. తనకు కార్డు పంపిన విషయం వాస్తవమేనని తాను వివాహానికి



హాజరు కాలేదని రంగారావు తెలిపారు. వీటితోపాటు తాను జన్మించిన ఊరు,తల్లిదండ్రులు, చదువుకున్న విద్యాభ్యాసం, ఉద్యమ, ప్రస్థానం, కుటుంబ వివరాలను ఎన్ఐఏ అధికారులు అధికారులు అడిగి తెలుసుకున్నారాని అన్నారు. మావోయిస్టు పార్టీతో ఉన్న సంబంధాలు ఏమిటని ప్రశ్నించారు. తాము ప్రజాక్షేత్రంలో చట్టానికి లోబడి రాజకీయ పార్టీని నిర్వహిస్తున్నామని ఆ కోణంలో అనేకమంది వ్యక్తులు పరిచయం అవుతారని అందులో ఒకరు గాదె ఇన్నయ్య తో కానీ ఆ పార్టీతో మావోయిస్టులతో కానీ ఆ పార్టీతో కానీ మాకు ఎలాంటి సంబంధాలు లేవన్నారు మావోయిస్టు పార్టీతో గత 20 సంవత్సరాలుగా మాకు భిన్నా అభిప్రాయాలు ఉన్నాయని వాటిపై సైద్ధాంతికంగా పోరాటం చేశామన్నారు ఈ క్రమంలో తమ పార్టీకి చెందిన సుమారు 25 మంది కార్యకర్తలను ఆ పార్టీ పొట్టన పెట్టుకున్న తీరును వివరించామన్నారు. అయితే మిమ్ములను అరెస్టు చేయలేదు కదా ఎందుకు, ఎన్ఐఏ విచారణ చేస్తుందని రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేశారని అడిగారని గాదె ఇన్నయ్య నీ కూడా సెక్షన్ 160 ప్రకారమే విచారణ పేరుతో పిలిచి అరెస్టు చేశారని తనకు కూడా అదేవిధంగా నోటీసులు ఇచ్చారు కనుక ఆ భయం ఉండటం సహజమని రంగారావు తెలిపానని పేర్కొన్నారు. ఉపాచటం మీద మీ అభిప్రాయం ఏమిటి అని ఎన్.ఐ ఎ అధికారులు ప్రశ్నించారని ఉపాచట్టం దేశానికి ద్రోహం చేసే వారిపై ప్రయోగిస్తే తాము అర్థిస్తామని కానీ ప్రజాస్వామికంగా, ప్రజా హక్కుల కోసం ప్రజా ఉద్యమాలలో పనిచేసే వారిపై ఉపాచట్టం ప్రయోగిస్తే ఖచ్చితంగా దానిని వ్యతిరేకిస్తామని తెలిపామని రంగారావు వెల్లడించారు ఈ విలేకరుల సమావేశంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మం నరసయ్య , మాస్ లైన్ రాష్ట్ర కార్యవర్గ రాష్ట్ర సభ్యులు కే రమా తదితరులు పాల్గొన్నారు

## వెన్నునొప్పితో బాధపడుతూ మహిళ ఆత్మహత్య

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

ములుగు మండలంలోని గొల్లవాడ గ్రామానికి చెందిన సునేటి వసంత (52) అనే మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది.ఆమె గత నాలుగు సంవత్సరాలుగా తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతూ చికిత్స పొందుతూ వచ్చారు.అయినప్పటికీ ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో, నిరంతర నొప్పి కారణంగా మానసికంగా కలత చెంది జీవితం పట్ల విసుగుతో ఈ నెల 17వ తేదీ సాయంత్రం సుమారు ఐదు గంటల ముప్పై నిమిషాల సమయంలో తెలియని పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.అస్వస్థతకు గురైన ఆమెను మొదట ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి, అనంతరం వరంగల్‌లోని ఎం.జి.ఎం. ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 21వ తేదీ రాత్రి ఎనిమిది గంటల పద్నాలుగు నిమిషాలకు ఆమె మృతి చెందారు.ఈ ఘటనపై మృతురాలి కుమారుడు సునేటి సతీష్ ఫిర్యాదు చేయగా, ఉపనిర్వాహక అధికారి ఉపేందర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఎక్సైజ్ శాఖ స్వాధీన పరుచుకున్న వాహనాల వేలం.

**డిపాజిట్‌తో పాల్గొనాలని నియమం.**

**వేలం పాటా పాడిన రోజు చెల్లింపు తప్పనిసరి.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 23:** ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ములుగు పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను నేడు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు నిర్ణయించిన ప్రారంభ ధరలో 50 శాతం మొత్తాన్ని ముందస్తుగా చెల్లించి పాల్గొనవలసి ఉంటుంది. వేలంలో వాహనం పొందిన వారు అదే రోజున మిగిలిన మొత్తాన్ని పూర్తిగా చెల్లించి వాహనాన్ని తీసుకెళ్లాలి. పాడైన వాహనాలను ముక్కలు చేసి మాత్రమే తరలించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అలాగే వాహనం పొందిన వారు వర్తించే పన్నును తప్పనిసరిగా చెల్లించాలి. ఈ వేలంపాట ఈ మధ్యాహ్నం 12.30 గంటలకు భూపాలపల్లి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి సమక్షంలో ములుగు కేంద్రంలో నిర్వహించబడుతుంది.

## ఏజెన్సీలో క్షుద్ర పూజల కలకలం

**వెంకటాపురం ప్రభాతవార్త,**



ఏజెన్సీ వెంకటాపురం మండలం బోధపురం గ్రామ శివారులో క్షుద్ర పూజల కలకలం ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. నిత్యం వాహనాలు సంచరిస్తున్న ప్రదేశం కావడంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రదేశంలో కుంకుమ పసుపు, నిమ్మకాయలు, ముగ్గుతో కూడిన చేతబడి చేసినట్టు ఆనవాలు కనిపిస్తున్నాయి. ఈ క్షుద్ర పూజలు గుప్తనిధుల కోసమే చేసినట్టు తెలుస్తుంది. దీంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని పట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## ఇన్స్పెక్టర్ వెంకటనారాయణకు డిజిపి ప్రశంసా పత్రం

**వ్యాసరచన పోటీలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాత వార్త ఏప్రిల్ 22:** పోలీసుల స్మారక దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో ములుగు జిల్లాకు చెందిన ఇన్స్పెక్టర్ సి.హెచ్. వెంకటనారాయణ ప్రథమ స్థానం సాధించారు.ఈ పోటీలో "స్థానిక స్థాయి పోలీసింగ్ మెరుగుదలకు పోలీసు అధికారుల పాత్ర" అనే అంశంపై జరిగిన అధికారుల విభాగంలో ఆయన ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. ప్రస్తుతం ములుగు జిల్లాలో రవాణా విభాగ అధికారి గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ విజయానికి గాను రాష్ట్ర పోలీసు ప్రధాన అధికారి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఆయనను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## టీడీపీ నేత యలమర్తి రవి మృతికి కొత్వాల సంతాపం...

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యలమర్తి రవీంద్రబాబు (63 ) అనారోగ్యంతో మరణించారు. బుధవారం పాల్వంచ పట్టణ పరిధి సబ్ స్టేషన్ ఏరియాలోని రవి భౌతికకాయానికి రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,



సానుభూతి, సంతాపం తెలిపారు. వర్తక సంఘం మాజీ కార్యదర్శి, రేషన్ షాప్ డీలర్ మిట్టపల్లి రామారావు దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొని, ఆయన కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. కరకవాగు నివాసి యలమంచిలి చంద్రశేఖర్ (చందు) ఇటీవల మరణించారు. బుధవారం ఆయన దశదిన కర్మల సందర్భంగా కొత్వాల పాల్గొని, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, మహీపతి రామలింగం, కోండం వెంకన్న గౌడ్, నూకల రంగారావు, పైడిపల్లి మహేష్, చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారి, కాంట్రాక్టర్స్ కాలనీ డిష్ ప్రసాద్, భట్టు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె చేయడం ఖాయం...

### - విలేకరుల సమావేశంలో ఏఐటియుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

కొత్తగూడెం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:





ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించి పెండింగ్ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె చేస్తామని గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. బుధవారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. కారుణ్య ఉద్యోగాలపై ఏసీబీ విచారణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సంస్థలో మెడికల్ వ్యాలిడేషన్ కోసం ఎదురు చూస్తున్న కార్మికులు అధికసంఖ్యలో ఉన్నారని పెండింగ్ లో ఉంచిన మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు రూ.50 వేల కోట్లను వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటిని చెల్లించకుండా కావాలని సింగరేణి సంస్థను నష్టాల్లోకి తీసుకెళ్లి సింగరేణి సంస్థను సర్వనాశనం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యం కలిసి , కొత్త గనులను ప్రారంభించకుండా సంస్థలో కార్మికులు అధికసంఖ్యలో ఉన్నారని మెడికల్ బోర్డు నిలిపివేశారని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. అదేవిధంగా క్రమం తప్పకుండా స్ట్రక్చర్ కమిటీను నిర్వహించి కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు కే. వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, వై.వి రావు, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, సందబోయిన శ్రీనివాస్, గోపి, హుమాయూన్, నితిన్, గంగారం, మండల రాజేశ్వరరావు, లక్ష్మీ  ్మనారాయణ, సోమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు వేసవి ఎండలతో జాగ్రత్తగా ఉండాలి

రుద్రంపూర్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5 ఇంక్లైన్ మైన్‌లో సింగరేణి సంస్థ ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడింది. బుధవారం 1వ షిఫ్ట్, 2వ షిఫ్ట్‌లలో హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మెయిన్ హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత పాల్గొని ఉద్యోగులకు ఎండాకాలంలో సంభవించే హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్ వంటి సమస్యల గురించి వివరించి, వాటి నివారణకు తగిన జాగ్రత్తలను సూచించారు.



తగినంత నీరు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, సూర్యరశ్మి నుండి రక్షణ పొందడం వంటి ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మైన్



మేనేజర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ... ఉద్యోగులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగుల్లో ఆరోగ్యంపై అవగాహన మరింత పెరిగింది. ఉద్యోగులు ఈ సూచనలను పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అధికారులు సూచించారు. సింగరేణి సంస్థ ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైన్ మేనేజర్ శ్రీ శ్యామ్ ప్రసాద్, వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్, ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ భూక్యా రమేష్, ఐఎన్టీయూసీ పిట్ సెక్రెటరీ చిలక రాజయ్య, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి జిల్లా ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెంలోని సింగరేణి చిల్డ్రన్స్ పార్క్ లో ధరిత్రి దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటేనే మానవాళికి మనుగడ ఉంటుందని ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్.ఎస్.కె నూరి మెహరు న్నీసా, జిల్లా కోఆర్డినేటర్ ఎం. జ్యోతిరాణి, కోశాధికారి సమ్మయ్య,




ముఖ్య ప్రతినిధులు జరీనాబీ, షేక్ ఖాదర్ మొయినుద్దీన్, కళ్యాణి, అంజమ్మ, యశోద, కళావతి తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## జాతీయ రెజ్లింగ్ క్రీడాకారుడు వెంకట ప్రసాద్‌ను పరామర్శించిన డి.వై.ఎస్.ఓ.

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: గత నెల చత్తీస్గడ్ రాష్ట్రంలో జరిగిన కేలో ఇండియా ట్రైబల్స్ జాతీయస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో క్వార్టర్ ఫైనల్ రౌండ్ నందు మ్యాచ్ లో తలపడుతున్న వెంకట ప్రసాద్ కు కాలు మణికట్టు వద్ద ప్యాక్చర్ అవడంతో ఛత్తీస్గడ్ రాష్ట్రం రాయపూర్ లో శాస్త్ర చికిత్స పూర్తి చేసుకుని తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వెంకటప్రసాద్ ను బుధవారం జిల్లా క్రీడా అధికారి పరందామ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. వెంకట ప్రసాద్ కాలు శస్త్ర చికిత్స కు సంబంధించిన వివరాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని రిపోర్ట్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పరంధామ రెడ్డి మాట్లాడుతూ... వెంకట ప్రసాద్ ఎంతో ప్రతిభవంతుడైన రెజ్లింగ్ క్రీడాకారుడు అని ఇటీవల గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్ ,ఢిల్లీలో, జరిగిన పలు జాతీయస్థాయి పోటీలలో ఎంతో ప్రతిభ కనబరిచి ఇటీవల కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగిందని, వెంకట ప్రసాద్ కు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని వెంకట్ ప్రసాద్ త్వరగా కోలుకొని మళ్లీ రెజ్లింగ్ పోటీలలో జిల్లా తరఫున పాల్గొని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలో సత్తా చాటి పతకాలు గెలుపొంది జిల్లా కీర్తిని చాటాలని ఆయన ఆశ బావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. కాశీ హుస్సేన్, తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఇ.మొగిలి, అసోసియేషన్ సభ్యులు ఆదినారాయణ, జస్వంత్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బార్ ఆధ్వర్యంలో జిల్లా జడ్జి పరిచయ కార్యక్రమం...

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

కొత్తగూడెం ఈసీ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత పరిచయ కార్యక్రమం బుధవారం లైబ్రరీ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు కిరణ్ కుమార్ ముధలకర్ అధ్యక్షత వహించారు. సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి ని పుష్పగుచ్ఛం తో సత్కరించారు. అధ్యక్షులు బెంచ్‌బార్ సమన్వయం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ... వృత్తి నైతికత, కోర్టు క్రమశిక్షణపై దృష్టి సారించారు. బెంచ్, బార్ మధ్య పరస్పర గౌరవం అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షుడు - I (మహిళలు) షేక్ సాజహాన్ పర్వీన్‌ఉపాధ్యక్షుడు - II కాటూరి సంజీవరావు, ప్రధాన కార్యదర్శి గడిపల్లి మహేష్, జాయింట్ కార్యదర్శి గడదాసు నాగరాజు, క్రీడా కార్యదర్శి బానోత్ దేవదాస్, నకరాకంటి ఉమ, మల్లెల ఉషారాణి, సీనియర్ న్యాయవాదులు జివికె మనోహర్, గణేష్ బాబు, పలివేల సాంబశివరావు,నాగిరెడ్డి, పోసాని రాధాకృష్ణ,ఉదయ్ భాస్కర్, రమేష్ కుమార్ మక్కడ్, వేల్పుల సుధాకర్, కసాని రమేష్,జూనియర్ , మహిళా న్యాయవాదులు, బార్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## స్తంభించిన ఆర్టీసీ చక్రం.. డిపోల వద్ద తీవ్ర ఉద్రిక్త

**- డిపో ప్రధాన ద్వారం ముందు బైఠాయించిన కార్మిక సంఘాలు బస్సులను అడ్డుకున్న ఆందోళనకారులు..**

**- పోలీసుల మోహరింపు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నేత కందుల భాస్కర్**

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ చక్రం స్తంభించిందని, కార్మికుల న్యాయపోరాటంతో కొత్తగూడెం డిపో వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్టీసీ ఉద్యోగ, కార్మిక సంఘాల పిలుపు మేరకు మంగళవారం అర్ధరాత్రి నుంచే సమ్మె ప్రారంభం కాగా బుధవారం తెల్లవారుజామున కొత్తగూడెం డిపోకు చేరుకున్న ఆర్టీసీ ఉద్యోగులు, సంఘాలు, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య భారీ



వాగ్వివాదం, తోపులాట జరిగింది. పోలీసులు ఆందోళనకారులను బలవంతంగా అరెస్టు చేసి చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. ఎన్ని ఆంక్షలు విధించినా, అరెస్టులు చేసినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతతోనే విజయం సాధ్యమని, ప్రతి ఒక్కరూ సమ్మెకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ మొండి వైఖరి వల్లే ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన కార్యక్రమంలో సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, గెద్దాడ నగేష్, భూక్యా శ్రీనివాస్, కె.రత్నకుమారి, లక్ష్మీనారాయణ, షాహీమ్, కైసర్, షమీమ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.




## హిందూ సమ్మేళనానికి జిల్లా ఎస్.పి రోహిత్ రాజ్‌కి ఆహ్వానం

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



ఈ నెల 26న కొత్తగూడెంలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించి సమ్మేళనం కమిటీ సభ్యులు జిల్లా ఎస్.పి రోహిత్ రాజ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సమ్మేళనం యొక్క ఉద్దేశాలు, కార్యక్రమ వివరాలు మరియు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఎస్.పి కి వివరించారు. కార్యక్రమం శాంతియుతంగా, క్రమబద్ధంగా నిర్వహించబడుతుందని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్.పి కార్యక్రమంపై వివరాలు తెలుసుకుని, చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, హిందూ సమ్మేళనం కార్యక్రమం సమాజ ఐక్యత, ధర్మ పరిరక్షణ, సాంస్కృతిక విలువల బలోపేతం లక్ష్యంగా నిర్వహించబడుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పి. వీరవర్ధనరావు, కార్యదర్శి లట్టి జగన్ మోహన్, సభ్యులు గుర్రం వెంకట్ రెడ్డి, పిల్లి రాజేశ్వరరావు, యెలదండి పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టీజీజీడీఏ ఎన్నికలు ఏకగ్రీవం...

**- అధ్యక్షుడిగా డాక్టర్ దుబ్బాసి ప్రవీణ్ కుమార్ ఎన్నిక**





కొత్తగూడెం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం (మోడ్రన్ మెడిసిన్) యూనిట్‌కు 2026-2028 కాలానికి నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా, ఏకగ్రీవంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 6 నామినేషన్లు దాఖలవగా, అవన్నీ చెల్లుబాటు కావడంతో అన్ని పదవులకు పోటీ లేకుండానే అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా డాక్టర్ దుబ్బాసి ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బి. సైదులు, కోశాధికారిగా డాక్టర్. భూక్య వీరబాబు ఎన్నికయ్యారు. జనరల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ రామవత్ బలోజీ, డాక్టర్ ఆర్. కరుణాకర్, డాక్టర్ అజహర్ బాబా షేక్ ఎంపికయ్యారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి తిరస్కరణలు లేదా ఉపసంహరణలు నమోదు కాకుండా, మొత్తం 6 నామినేషన్లు చెల్లుబాటు కావడం విశేషం. కొత్తగా ఎన్నికైన కమిటీకి వైద్యుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తమ పదవీకాలంలో వైద్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్ష వ్యక్తమవుతోంది.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు..

సుజాతనగర్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త: కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని సుజాతనగర్‌లో ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే చలివేంద్రాన్ని కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహం తీర్చే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి , 22వ డివిజన్ కార్పొరేటర్ లింగం పుష్పవతి , సిపిఐ, సిపి ఎం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాసంఘవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మూడు గణేష్ మాట్లాడుతూ, సుజాతనగర్ ప్రాంతం రోజూ వందలాది మంది తో నిత్యం రాకపోకలు జరిగే ప్రదేశమని, ఇలాంటి ప్రాంతాల్లో చలివేంద్రం ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ చలివేంద్రం ద్వారా అనేకమంది ప్రజలకు తాగునీరు అందించి వారి దాహాన్ని తీర్చడమే లక్ష్యమని చెప్పారు.ప్రారంభోత్సవంలో భాగంగా ఆయన స్వయంగా నీటిని ప్రతి ఒక్కరికి అందిస్తూ ఇకనుంచి ఈ చలివేంద్రం



ప్రజలందరి దాహాన్ని తీర్చే సేవా కేంద్రంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని, వేసవి కాలంలో ఇది ప్రజలకు ఎండ దెబ్బ తగలకుండా ఎంతో ఉపశమనం కలిగిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు ఈ చలివేంద్ర ఏర్పాటును అభినందించారు.ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు చింతలపూడి సాయికుమార్, కాంగ్రెస్ నాయకులు పిచ్చిరెడ్డి, సిపిఐ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏకపక్ష వైఖరికి హైకోర్టు బ్రేక్..

**- ఖమ్మంలో మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ నాయకులు**

**- ధర్మమే గెలిచింది: పీసీ ఘోష్ కమిషన్‌పై స్టే పట్ల తాతా మధుసూదన్ హర్షం**

**- జిల్లా కార్యాలయంలో పండుగ వాతావరణం**

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:** ఏప్రిల్ 22,పీసీ ఘోష్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందంటూ దాఖలైన పిటిషన్లపై నేడు హైకోర్టు స్టే విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ తీర్పుతో కమిషన్ నివేదిక ఆధారంగా క్రిమినల్ చర్యలు లేదా తదుపరి విచారణ చేపట్టాలనుకున్న ప్రభుత్వ ప్రయత్నాలకు బ్రేక్ పడింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ (జిల్లా పార్టీ కార్యాలయం) ఎదుట పార్టీ శ్రేణులు బాణాసంచా కాలుస్తూ సంబరాలు నిర్వహించారు. న్యాయమే గెలిచిందని హర్షం వ్యక్తం చేస్తూ, నాయకులు మరియు కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుల సండ్ర వెంకట వీరయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా సీనియర్ నాయకులు ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, పగడాల నరేందర్, గొట్టిముక్కల శ్రీనివాస్, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, వెంకట్, మాటేటి కిరణ్, మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన నాయకులు...

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: ఇటీవల మోకాలు శస్త్ర చికిత్స చేయించుకుని కొత్తగూడెం విచ్చేసిన శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుని బుధవారం కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మోకాలికి జరిగిన శస్త్ర చికిత్స జరిగిన విధానాన్ని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని లగడపాటి మిత్రబృందం ఆకాంక్షించారు. మాజీ వార్డు సభ్యులు పాలబోయిన సంపత్, మోతుకూరి వీరన్న, దుగ్గిదేవర మురళి, వీరా చారి, ప్రవీణ్, హేమచంద్రరావు, వెంకటయ్య, ఆటో యూనియన్ ఏఐటియుసి నాయకులు రవి, స్వామి పాల్గొన్నారు.



## గుండెపుడి మేడికుంట అభివృద్ధి కోసం ఇరిగేషన్ సర్వే

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:** మండల పరిధిలోని గుండెపుడి గ్రామ సమీపంలో ఉన్న తరాలనాటి ప్రాముఖ్యత కలిగిన మేడికుంట చెరువును అభివృద్ధి చేసేందుకు జిల్లా ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఆ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మీనా సర్వే నిర్వహించారు. గుండెపుడి గ్రామస్తులు పలువురు మేడికుంట చెరువును అభివృద్ధి చేయాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కు విజ్ఞప్తి చేయడంతో ఆయన ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. మేడికుంట చెరువు కట్టను పటిష్టంగా వెడల్పు చేసి, కట్ట పొడవునా లైటింగ్, పండుగల సమయంలో వేడుకల కోసం ప్రత్యేకంగా ఘాట్ ఏర్పాటు, సుందరీకరణ కోసం ఆ శాఖ ఆలోచనలు చేస్తోంది. అభివృద్ధి కోసం పనుల గుర్తింపు, ఇందుకోసం అవసరమైన నిధుల అంచనాతో ప్రణాళిక సిద్ధం చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు మేడికుంట చెరువు అభివృద్ధి కోసం ఇంజనీరింగ్ శాఖ సర్వే పనులను వేగవంతం చేసింది.



## ఈసీఆర్‌లో మెరుగైన ప్రతిభ

**- పమ్మి ప్రాథమిక పాఠశాలకు జిల్లా స్థాయి గుర్తింపు**

**ముదిగొండ ప్రభాతవార్త:**

ముదిగొండ మండలం పమ్మి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఈసీఆర్ (ఎవ్రీ చైల్డ్ రీడ్స్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైంది. ఖమ్మంలో మంగళవారం నిర్వహించిన ఈసీఆర్ కార్యక్రమ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రశంసా పత్రాన్ని అందుకుంది. ఈ సందర్భంగా డీఈఓ చైతన్య జైనీ, ఎంఈఓ డి. రమణయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శైలేంద్ర పాఠశాల ఉపాధ్యాయులను




అభినందించారు. విద్యార్థుల చదవు నైపుణ్యాల పెంపులో ఈసీఆర్ కార్యక్రమం ద్వారా పాఠశాల సాధించిన ఫలితాలు ప్రశంసనీయమని అధికారులు తెలిపారు.




## మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి

- వీధిదీపాలు ఏర్పాట్లు పారిశుద్ధ నిర్వహణపై ప్రత్యేక చర్యలు
- కౌన్సిల్ సమావేశంలో పలు తీర్మానాలు

**మధిర ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలో పర్యావరణ పరిశుభ్రత డ్రైనేజీ వ్యవస్థ విద్యుత్ దీపాల ఏర్పాట్లు ఇతర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించే దిశగా చర్యలు చర్యలు చేపట్టనున్నట్లు చైర్పర్సన్ సామినేని సుజాత తెలిపారు. బుధవారం మున్సిపల్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ లో పలు అంశాలపై సుదీర్ఘ చర్చ నిర్వహించారు. సమావేశం అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. రానున్న వర్షాకాలం పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పట్టణంలో డ్రైనేజీ కాలువల పూడికతీత చర్యలను చేపట్టనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో వీధిదీపాల ఏర్పాట్లు ప్రత్యేకంగా 350 విద్యుత్ స్తంభాల ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు మడుపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 458లో ఒక ఎకరా భూమిలో ఎస్ టి పి నిర్మాణానికి కౌన్సిల్ తీర్మానించినట్లు తెలిపారు. ట్యాంక్ బండ్ పై మరమ్మత్తుల నిర్వహణ విద్యుత్ కేబుల్ ఏర్పాటు విద్యుత్ దీపాల ఏర్పాట్లు తక్షణమే చేపట్టనున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ కార్మికులకు యూనిఫాం ఇతర వస్తువుల పంపిణీకి, ట్రాక్టర్లు చెత్త వాహనాల నిర్వహణకు సంబంధించి, విద్యుత్ శాఖకు చెల్లించవలసిన బకాయిల విషయంలో చెల్లింపులు చేయనున్నట్లు



తెలిపారు. అలాగే ఈ ఏడాది కాలానికి పారిశుద్ధ్య సిబ్బంది జీతాల కు సంబంధించి తీర్మానాన్ని ఆమోదించినట్లు తెలిపారు. మహాప్రస్థానం లో సమాధుల తొలగింపు ప్రక్రియకు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని అలాగే ఇప్పటినుండి కొత్తగా ఎవరు సమాధులను నిర్మించకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనులపై పర్యవేక్షణ తో పాటు త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టనున్నట్లు చైర్ పర్సన్ వెల్లడించారు. మధిర మున్సిపాలిటీ లో చేపడుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు అధికారులు పాలకవర్గం సమన్వయంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించడం జరిగిందని చైర్పర్సన్ సుజాత వెల్లడించారు. కౌన్సిల్లో సభ్యులు పలు అంశాలపై చర్చించడం జరిగింది అని ఆమె తెలిపారు. సమావేశంలో కమిషనర్ అరిగెల సంపత్ కుమార్, వైస్ చైర్మన్ కోనధని కుమార్, మేనేజర్ ఉదయ్ కుమార్ అన్ని వార్డుల కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కలగరువు గ్రామానికి రూ 6.5 కోట్లు మంజూరు

- సర్పంచ్ విన్నపానికి స్పందించిన డిప్యూటీ సీఎం

**మధిర ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మండల పరిధిలోని నక్కల గరువుగ్రామానికి రూ.6.5 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. గ్రామ సర్పంచ్ సంపసాల రామకృష్ణివిన్నపం మేరకు ఏళ్లకాలంగా మరమ్మత్తులు లేకుండా నిరుపయోగంగా మారిన గ్రామ రహదారి పాలవాగుపై బ్రిడ్జి కి సంబంధించి చేసిన విన్నపానికి డిప్యూటీ సీఎం స్పందించి నిధులు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ తెలిపారు. గ్రామం నుండి మధిర పట్టణానికి అనుసంధానంగా ఉన్న రహదారి విస్తరణతో పాటు నూతన నిర్మాణానికి గాను రూ 4.5 కోట్లు పాలవాకుపై బ్రిడ్జి నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే నక్కలగరువు గ్రామం నుండి జిలుగుమాడు శివాలయం వరకు ఉన్న రహదారి నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేసినట్లు సూరంశెట్టి తెలిపారు. తమ గ్రామానికి కోట్ల రూపాయల నిధులను విడుదల చేసి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు సర్పంచ్ రామకృష్ణ ఉప సర్పంచ్ దేవిశెట్టి కుమారి తోపాటు పాలకవర్గం ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సమస్యలపై పట్టు వదలని రీతిలో నిధులు మంజూరు కోసం కృషి చేసిన సర్పంచ్కు, నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎంకు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## పెట్రోల్ బంకుల్లో నిండుకున్న నిల్వలు

**- అరకొర స్టాక్ కోసం బారులు తీరుతున్న వాహనాలు**

**- నో స్టాక్ బోర్డుతో దర్శనమిస్తున్న పెట్రోల్ బంకులు**

**మధిర ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

అమెరికా ఇరాన్ యుద్ధం నేపథ్యంలో నెలకొన్న ఇంధన వనరుల సమస్య ప్రభావం మధిర నియోజకవర్గం పై స్పష్టంగా కనిపిస్తోంది. కొంతకాలంగా వంట గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు కొనసాగుతున్న పరిస్థితులు తెలిసిందే. ప్రస్తుతం పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ నిలువలు నిండుకుండడంతో ద్విచక్ర వాహనాలు కార్లు పెట్రోల్ కోసం బంకుల వద్ద బారులు తీరాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితి మండలాల పరిధిలో పరిసర ప్రాంతాల్లో ఉన్న పెట్రోల్ బంకుల్లో అప్రకటిత నో స్టాక్ పరిస్థితులు కొద్ది రోజులుగా కనిపిస్తున్నప్పటికీ మధిర పట్టణంలో బుధవారం ఒక్కసారిగా పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ నిలువలు నిండుకున్నాయి అన్న వార్త వాహనదారులు ఆందోళనకు గురిచేసింది. క్షణాల్లో వందలాదిగా వాహనదారులు పెట్రోల్ బంకు ల వద్దకు చేరుకొని పెట్రోల్ కోసం బారులు తీరారు. కాగా ఉన్న కొద్దిపాటి నిల్వలను అత్యవసర పరిస్థితుల కోసం రిజర్వు చేయాల్సిన పరిస్థితులు బంకు యాజమాన్యాలకు కంపెనీలు నిబంధనలు విధించడంతో



విధిలేని పరిస్థితుల్లో రిజర్వు నిలువలను కూడా వాహనదారులకు పంపిణీ చేయడం కనిపించింది. రోజువారి విడుదల చేయాల్సిన ట్యాంకర్లు గడిచిన వారం రోజులుగా డీడీలు చెల్లించినప్పటికీ పెట్రోల్ కంపెనీలు యాంకర్లకు స్టాక్ ను విడుదల చేయకపోవడం పట్ల ఈ సమస్య తలెత్తుతున్నదని పెట్రోల్ బంకుల యాజమాన్యాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఈ పరిస్థితి మరింత జటిలంగా మారనున్నదని వారు పేర్కొనడం పెట్రోల్ డీజిల్ పై నెలకొననున్న పరిస్థితులను చెప్పకనే చెప్పడం గమనార్హం. ప్రస్తుతం ఆర్టిసి లో కొనసాగుతున్న సమ్మె కు తోడు పెట్రోల్ బంకుల్లో నెలకొన్న పరిస్థితులు మరో మారు కోవిడ్ సమయంలో పరిస్థితులను పోల్చుకునే విధంగా మారాయి అని చెప్పవచ్చు.

## మండలంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి పొంగులేటి..

- హారతులతో స్వాగతం పలికిన మహిళలు..
- 15 కోట్ల 55 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**టేకులపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** టేకులపల్లి మండలంలో ఎమ్మెల్యే



కోరం కనకయ్యతో కలిసి రెవెన్యూ,గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఆర్ సి పేట వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే కోరం కనకయ్య, లను కోరం సురేందర్ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన ఖాదర్ బాబు ని వారి నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య. పర్యటనలో భాగంగా మండలంలో 15 కోట్ల55 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. మొక్కంపాడ్ పూబెల్లి గ్రామాల మధ్య రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి ఐటీడీఏ ఆధ్వర్యంలో ద్వారా 8 కోట్ల 75 లక్షల రూపాయలతో మంత్రి శంకుస్థాపన చేశారు. మద్రాస్ తండా మేలమడుగు గ్రామాల మధ్య గల బీటీ రోడ్డు ఐటీడీఏ ఆధ్వర్యంలో ద్వారా 6 కోట్ల 80 లక్షల నిధులతో కుడిన అభివృద్ధి పనికి శంకుస్థాపన చేశారు. కోయగూడెం గ్రామం నందు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధికి సహకరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్లు నాణ్యతతో వంతెనను నిర్మించాలని వారు సూచించారు. నాణ్యతలేని బ్రిడ్జిలు ఎట్టి పరిస్థితుల్లో నిర్మించవద్దు. అటువంటి వాటికి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానం లేదని వారు తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తిచేసి రెండు నెలల్లోనే పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. టేకులపల్లి మండలం ప్రజలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య అండగా వున్నాడుఅని వారు అన్నారు. అభివృద్ధి పనుల్లో ఏ పనికైనా నేను ముందు ఉంటానని వారు తెలిపారు. ప్రజల అవసరాల మేరకు చేయవలసిన రోడ్డు నిర్మాణ పనులకు ప్రతిపాదనలు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు.

## సమ్మె ప్రభావంతో ప్రయాణికుల ఇక్కట్లు

- డిపోల్లో నిలిచిపోయిన బస్సులు
- సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధమన్న ప్రభుత్వం
- తగ్గేదే లేదఓటున్న కార్మిక సంఘాలు
- నాటి పదేళ్లు... నేటి రెండేళ్లు..
- ప్రజల్లో ఆర్టీసీ సమ్మెపై చర్చ భిన్నాభిప్రాయాలు

**మధిర ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు అర్ధరాత్రి నుండి సమ్మెకు దిగడంతో ఆర్టీసీ బస్సులు డిపోలకు పరిమితమయ్యాయి. కార్మిక సంఘాల జేఏసీ అనుబంధ రాజకీయ కార్మిక సంఘాల నాయకుల మద్దతుతో డిపోల పరిధిలో కార్మికులు సమ్మెను ఉధృతం చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మధిర డిపో పరిధిలో మంగళవారం అర్ధరాత్రి నుండి బస్సులను బయటకు రాకుండా కార్మిక సంఘాల నాయకులు అడ్డుకున్నారు. ఆర్టీసీ యాజమాన్యం అధికార యంత్రాంగం కార్మిక సంఘాలతో నిన్న నిర్వహించిన చర్చలు విఫలం కావడంతో కార్మిక సంఘాల జేఏసీ సమ్మెకు దిగనున్నట్లు నాయకులు ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి గమ్య స్థానాలకు చేరుకోవాల్సిన ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు, వేసవి సెలవులు ఇతర అవసరాల



కోసం ప్రయాణాలు సాగించే వారు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపు ఇవ్వడంతో ప్రభుత్వం రవాణా శాఖ ప్రత్యామ్నాయ చర్యలలో భాగంగా చేసిన ఏర్పాట్లు మధిర ప్రాంతంలో కాన రాలేదు. సమ్మె ప్రభావం ప్రధానంగా పేద మధ్యతరగతి వర్గాలపై ప్రభావం చూపుతుండగా, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకమును వినియోగించుకుంటూ ఉద్యోగ ఉపాధి అవకాశాలపై ఆధారపడిన వర్గాలకు తీవ్ర నష్టన్ని ఇబ్బందులను కలిగించిందని చెప్పవచ్చు. అలాగే వేసవి సెలవులు రేపటినుండి అమలు కానుండడంతో వివిధ ప్రాంతాలకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్న ప్రయాణికులకు సమ్మె విషయం కొంత నిరుత్సాహాన్ని ఆవేదనను మిగిల్చిందనే చెప్పవచ్చు.

# రాబోయే వ్యవసాయ సీజన్‌కి సత్తుపల్లికి గోదావరి జలాలు...

- సత్తుపల్లి ట్రంకు ద్వారా లక్ష 50 వేల ఎకరాల భూమికి సాగునీరు....
- వేగవంతంగా యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేయాలి....
- టన్నెల్ పనులను ఉమ్మడి జిల్లాల కలెక్టర్లలతో కలిసి పరిశీలించిన,మంత్రి తుమ్మల



**సత్తుపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి సత్తుపల్లి ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకొచ్చే లక్ష్యంతో కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.సీతారామ ఎత్తిపోతల పథకం యాతాలకుంట టన్నెల్ మిగిలిన 30 మీటర్ల పనులు 15 రోజుల్లో పూర్తి చేయాలని మంత్రితుమ్మల అధికారులకు సూచించారు.బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాల జిల్లా కలెక్టర్ లు అనుదీప్ దురిశెట్టి, అంకిత్ లతో కలిసి మంత్రి తుమ్మల విస్తృతంగా పర్యటించారు. సత్తుపల్లి మండలంలో సీతారామ ప్రాజెక్టు క్రింద నిర్మిస్తున్న యాతలకుంట టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లుఅశ్వారావుపేట ఎమ్మెల్యే లు జారే ఆదినారాయణ లతో కలిసి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో భాగమైన సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులను వేగవంతం చేసి రాబోయే వర్షాకాలానికి సత్తుపల్లి ఆయకట్టుకు గోదావరి జలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా మెయిన్ కెనాల్, 3 పంప్ హౌస్ లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించు కున్నామన్నారు. సత్తుపల్లి మండలంలోని యాతలకుంట టర్మినల్‌కు సంబంధించిన మొత్తం 1.78 కిలోమీటర్ల పనుల్లో చివరి 30 మీటర్ల పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని 15 రోజుల్లో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల కోరారు. గోదావరి లో వరదలు వచ్చేలోపు టర్మినల్ ఎగువ భాగంలోని స్ట్రక్చర్ నంబర్లు 5 నుంచి 10 వరకు ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మే నెలాఖరులోగా అసంపూర్తిగా ఉన్న అన్ని స్ట్రక్చర్ల పనులను పూర్తిచేయాలని,వర్షాకాలానికి ముందే టన్నెల్ ఎగువ భాగంలో ఉన్న ఆరు స్ట్రక్చర్ల నిర్మాణాన్ని అందువబాటులోకితీసురావాలనిసూచించారు. సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా సుమారు 43 కిలోమీటర్ల పొడవున 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనులు చేపట్టిందన్నారు. ఈ ట్రంకు ద్వారామొత్తం రూ.700 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పనుల్లో ఇప్పటివరకు సుమారు రూ.600 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని మంత్రి అన్నారు. ఇంకా మిగిలిన భూసేకరణకు అవసరమైన నిధులు పూర్తిగా మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. కోర్టు కేసులు లేదా భూసంబంధిత సమస్యల కారణంగా ఎక్కడైనా పనులు ఆలస్యమైతే వెంటనే జిల్లా కలెక్టర్లదృష్టికితీసుకురావాలని అధికారులకు మంత్రి సూచించారు.భూసేకరణలో కొన్ని సమస్యలు, అవసరమైన అనుమతులు ఇంకా పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ వాటిని త్వరితగతిన పరిష్కరించి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

కోర్టు కేసుల కారణంగా మరో ఒక కిలోమీటర్ కాలువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఆయకట్టు ఖమ్మం జిల్లా పరిధిలో ఉండగా, నిర్మాణ పనులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోకొనసాగుతున్నందున ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అటవీ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఒక్క కిలోమీటర్ పనుల కోసం వేల కోట్ల వ్యయం జరుగుతున్న ఈ ప్రాజెక్టులో చిన్న కారణాల వల్ల పనులు నిలిచిపోవడం సరికాదని మంత్రి తుమ్మల అధికారులకుస్పష్టం చేశారు. ఏ సమస్య వచ్చినా వెంటనే జిల్లా కలెక్టర్లు లేదా ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావాలనిసూచించారు.యాతాలకుంట టన్నెల్ నిర్మాణంపై గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్ణయం తీసుకుని కేవలం రెండు సంవత్సరాల్లో టన్నెల్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి రాత్రింబవళ్లు పని చేసి ఈ సీజన్‌లోనే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.రాజీవ్ కాలువ స్టెబిలైజేషన్ ద్వారా ఇప్పటికే సుమారు 1.35 లక్షల ఎకరాలకు నీరు అందించామని మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం నాగార్జునసాగర్ జలాలు అందకపోయినా వైరా ఆయకట్టు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాలకు గోదావరి జలాలను మళ్లించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా సత్తుపల్లి, వేంసూరు, దమ్మపేట, మండలాలకు కూడా నీరు అందించే అవకాశముందని అన్నారు .



## - వచ్చే ఏడాదికి దమ్మపేట అశ్వరావుపేటలకు నీరు.....

నాలుగో పంప్ హౌస్ పనులు పూర్తి అయితే వచ్చే సంవత్సరం అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు గోదావరి జలాలు అందించ వచ్చని తెలిపారు. దీంతో మొత్తం 110 కిలోమీటర్ల మేర కాలువవ్యవస్థపూర్తవుతుందని, మెయిన్ కాలువతో పాటు మూడు పంప్ హౌస్‌లను వినియోగించి గోదావరి జలాలను ఉభయ జిల్లాల్లోని 8 నియోజకవర్గాలకు సరఫరా చేసే అవకాశంకలుగుతుందని అన్నారు.సీతారామ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి ఇప్పటికేఅన్నినియోజకవర్గాల్లో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనిఆదేశించారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తేనే ప్రాజెక్ట్‌ను నిర్దేశిత కాలంలో పూర్తి చేసి ఉభయ జిల్లాలను సస్యశ్యామలంగా మార్చగలమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈ కృష్ణ, డి ఈ లు చంద్రశేఖర్, కృష్ణ శంకర్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఏఎంసి చైర్మన్లు దోమ ఆనందబాబు, నీరజ చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, ఇరిగేషన్ ఏఈ నరసింహారావు, సర్పంచ్ తాటి మహాలక్ష్మి మోహన్ రావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదే చెన్నారావు ,తమ్మిన రవి,ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ఫలితాలు ప్రజలకు చూపాలి....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు..
- జూన్ మొదటి వారానికి బైపాస్-కేబుల్ బ్రిడ్జ్ మధ్య రిటైనింగ్ వాల్ పూర్తి చేయాలి..
- మొక్కజొన్న 2.17 లక్షల టన్నులు, వరి 2,37,500 టన్నుల కొనుగోళ్లు లక్ష్యంగా వేగవంతం చేయాలి..
- 92 కోట్లతో 20 ఎకరాల్లో స్పోర్ట్స్ హబ్ ప్రతిపాదనలు - 50 శాతం కేంద్ర నిధుల సమీకరణకు చర్యలు..
- ఎస్టీపీ, యూజీడీ, రోప్‌వే అవసరమైన పనులు వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలి..



**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం:**

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ఫలితాలు ప్రజలకు చూపాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

పౌర సరఫరాలు, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, పంటల కొనుగోలు, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రగతి, ఖమ్మం నగర కార్పొరేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా ..మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పంటల కొనుగోళ్లు, నగర అభివృద్ధి పనులను ఎటువంటి ఆటంకాలు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ మొదటి వారానికి బైపాస్ నుంచి కేబుల్ బ్రిడ్జ్ వరకు మున్నేరు రిటైనింగ్ వాల్ ఎడమ, కుడి వైపుల పనులు పూర్తవ్వాలని, చిన్న గ్యాప్ కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఖమ్మం నగరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా ఇండోర్ స్టేడియం, క్రికెట్ స్టేడియం, క్రీడాకారుల వసతి గృహాలు, అతిథి గృహం, కన్వెన్షన్ హాల్ వంటి సదుపాయాలతో 20 ఎకరాల్లో 92 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కనీసం 50 శాతం కేంద్ర నిధులు సమీకరించేలా చర్యలు తీసుకోవాలని, 200 మంది క్రీడాకారులకు వసతి కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.సింథటిక్ రన్నింగ్ ట్రాక్ అత్యున్నత నాణ్యతతో నిర్మించబడిందని, దానికి సరైన నిర్వహణ, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి త్వరలోనే క్రీడా కార్యక్రమాలు ప్రారంభించా లని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్రీడా పోటీలు నిర్వహించి ఘనంగా ప్రారంభోత్సవం చేయాలని తెలిపారు.

వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో రోడ్ డివైడర్ అధిక స్థలం ఆక్రమిస్తోందని, భవిష్యత్తులో మార్పులు చేయాలని, ఆకర్షణీయమైన మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. ధంసలాపురం ఎస్టీపీ స్థలాన్ని మూడు రోజుల్లో అప్పగించి, వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.ఖమ్మం ఖిల్లాకు రోప్‌వే నిర్మాణంలో వర్షాల వల్ల పనులు ఆగకుండా అవసరమైన పనులు వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని, ఈ నెలలో బేస్‌మెంట్ పనులు పూర్తి చేయాలని సూచించారు. మార్కెట్ అభివృద్ధి పనులు, పంటల కొనుగోళ్లు సమాంతరంగా జరగాలని, మార్కెట్ కాంపౌండ్ వాల్, మిగిలిన షెడ్లు ఈ నెలలో పూర్తి చేయాలని ఆదేశించారు. మార్కెట్‌లో నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సోలార్ పవర్ వినియోగంపై ప్రణాళికలు సిద్ధం చేసి విద్యుత్ ఉత్పత్తి, వినియోగం, విక్రయం అంశాలపై నివేదిక సమర్పించాలని సూచించారు. వరదల సమయంలో మార్కెట్‌లో నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంటల కొనుగోళ్లపై మంత్రి మాట్లాడుతూ.. ఏ కేంద్రంలోనూ గన్నీ బ్యాగుల కొరత రాకూడదని, అవసరమైన చోట అదనపు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, పీఏసీఎస్‌లలో డిమాండ్ మేరకు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిల్వ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరి కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదని, ఇతర జిల్లాలతో సమన్వయం చేసుకుని వరి తరలింపులు చేపట్టాలని సూచించారు. జీపీఎస్ ట్రాకింగ్ ఉన్న వాహనాలనే వినియోగించాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణ పెంచి రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, 4 లక్షల 34 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉండగా 2.17 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు 39 వేల టన్నులు కొనుగోలు చేశామని చెప్పారు. జిల్లాలో 72 వేల టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని తెలిపారు. 2,37,500 మెట్రిక్ టన్నుల వరి కొనుగోళ్లకు 308 కేంద్రాలు ప్రతిపాదించగా, 240 కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. 45 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. టీయూఎఫ్ఐడీసీ క్రింద 66 పనులు మంజూరు కాగా 63 పూర్తయ్యాయని, మిగిలిన 3 పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు. సింథటిక్ ట్రాక్‌ను 5 లేయర్లతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించామని చెప్పారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో రోడ్డు, డివైడర్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ధంసలాపురం ఎస్టీపీ స్థలాన్ని మూడు రోజుల్లో అప్పగించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మార్కెట్ అభివృద్ధి పనులు జూలై చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మే నెలలో వేగంగా పనులు కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలోని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రీ తుమ్మల నాగేశ్వరరావు..
- చర్చికాంపౌడ్ ఓవర్ బ్రిడ్జ మరమ్మత్తులకు చర్యలు చేపట్టండి
- ప్రకాష్ నగర్, చర్చికాంపౌండ్ ఓవర్ బ్రిడ్జిని జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం గాంధీచౌక్,ప్రభాతవార్త, ఏప్రిల్ 22:**



ఖమ్మం నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం నగరంలోని చర్చికాంపౌండ్, ప్రకాష్ నగర్ ఓవర్ బ్రిడ్జ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జల ప్రస్తుత పరిస్థితి, మరమ్మత్తుల అవసరం, ట్రాఫిక్ సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.చర్చికాంపౌండ్ ఓవర్ బ్రిడ్జపై ప్రయాణించే వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బ్రిడ్జ్ మధ్యభాగంలో రబ్బరు స్ట్రిప్స్ ఏర్పాటు చేసి వాహనాల ప్రయాణాన్ని సాఫీగా మార్చాలని సూచించారు. అలాగే, బ్రిడ్జపై ఉన్న గుంతలు, పగుళ్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, బ్రిడ్జ మీద ఉన్న పూల కుండలలో మొక్కలు సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులు, ప్రమాదాల సూచనలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.నగర అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న అన్ని పనులు నాణ్యతతో, సమయపాలనతో పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను దశలవారీగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంతో పరిశుభ్రమైన నగరంగా, ఆదర్శంగా ఖమ్మం నిలిచేలా చర్యలు...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు..
- విస్తృత రోడ్లు, 24 గంటల త్రాగునీరు, విద్యుత్ రోడ్లు, డ్రైనేజీ, కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:**



విస్తృత రోడ్లు, 24 గంటల త్రాగునీరు, విద్యుత్ తో, శాంతియుత వాతావరణంతో పరిశుభ్రమైన నగరంగా ఆదర్శంగా ఖమ్మం నిలిచేలా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.బుధవారం ఖమ్మం నగర కార్పొరేషన్ ఆర్టీఓ కార్యాలయం వద్ద కోటి 46 లక్షల రూపాయల వ్యయంతో ఆర్టీఓ ఆఫీస్ నుంచి బైపాస్ రోడ్డు వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు, విజయనగర కాలనీలో 50.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని విస్తృత రహదారులు, 24 గంటల తాగునీటి సరఫరా, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. శాంతియుత వాతావరణంతో పాటు పరిశుభ్రమైన నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని చెప్పారు. రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలు ఖమ్మాన్ని ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి దేవుడు తగిన శక్తి ఇవ్వాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ అవసరమైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. త్వరలో ఖమ్మంకు రింగ్ రోడ్ ఏర్పాటు కానుందని, ట్రాఫిక్ సమస్యలు త్వరలో పరిష్కార మవుతాయని పేర్కొన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టి ఖమ్మంను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ తుమ్మల అంటేనే అభివృద్ధి అని, ఖమ్మం నగరాన్ని నాలుగు వైపులా సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా ప్రతి డివిజన్‌కు నిధులు కేటాయిస్తూ సమాన అభివృద్ధిని సాధిస్తున్నామని చెప్పారు.నగరంలో రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రి ఎవరినీ నొప్పించకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. యూజీడీ పనులు జరుగుతున్నాయని, వెలుగు మట్ల ప్రాంతంలో ప్రజలకు మెరుగైన పర్యావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మోడల్ మార్కెట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు కూడా జరుగుతున్నాయని చెప్పారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఖమ్మం నగరం ఆదర్శ నగరంగా మారుతుందని, మంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు.ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నేడు రూ.50.85 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, ఆర్టీఓ ఆఫీస్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మంత్రి మార్గదర్శకత్వంలో నగర పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారుల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అన్ని డివిజన్లలో రోడ్డు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు,తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- న్యూఇరా విద్యా సంస్థల చైర్మన్ ఐ.వి.రమణారావు, డైరక్టర్ భూమేశ్వరరావు
- న్యూఇరాలో అంతర్జాతీయ ఎర్త్ డే

**ఖమ్మం విద్యా విభాగం ఎప్రిల్ 22, ప్రభాతవార్త:**



అంతర్జాతీయ ఎర్త్ డే సందర్భంగా న్యూఇరా విద్యార్థుల వినూత్న ప్రదర్శన నిర్వహించారు.స్థానిక న్యూఇరా పాఠశాలలో అంతర్జాతీయ ఎర్త్ డే ని పురస్కరించుకొని విద్యార్థులు సైకిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈర్యాలీ ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, కాలుష్య నియంత్రణలో భాగంగా సైక్లింగ్ వంటి పర్యావరణ హిత మార్గాలను ప్రోత్సహించడం లక్ష ్యంగా పెట్టుకున్నారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు “భూమిని కాపాడుదాం“, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిదాం“. “పచ్చదనం పెంచుదాం” వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు , డైరక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు మట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు చిన్నవయసు నుంచే ప్రకృతి పట్ల ఆరాధన, బాధ్యతను అలవర్చుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమాలు విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని ప్రతి విద్యార్థి ఒక “గ్రీన్ అంబాసిడర్” గా మారి సామాజంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.జి.సి. జిల్లా కోర్డినేటర్ ఇ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూమిని సంరక్షించటం మన అందరి బాధ్యత అని, చిన్న చిన్న చర్యలే పెద్దపెద్ద మార్పులకు కారణం అవుతాయని అన్నారు.




# ఖమ్మం లో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం

- మోడీపై ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలు జిల్లాలో రాజకీయ దుమారాన్ని రేపాయి. ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బుధవారం ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు దిశానిర్దేశంలో, స్థానిక 1 టౌన్ అధ్యక్షులు నరేష్ గాడిల అధ్యక్షతన నగరంలోని ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద బీజేపీ శ్రేణులు ధర్నాకు దిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, మల్లికార్జున ఖర్గేకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ, ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రధానిపై నోటిదురుసుగా ప్రవర్తించడం కాంగ్రెస్ సంస్కృతికి నిదర్శనమని ఈ సందర్భంగా నాయకులు మండిపడ్డారు.ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, మల్లికార్జున ఖర్గే తన స్థాయిని మర్చిపోయి ప్రేలాపనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రధానిపై ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు వంటిదని విమర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వెంకట్ గొంగుర, రుద్ర ప్రదీప్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు నిరంతరం మోడీపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని పెంచిన ప్రధానిని అవమానించడం అంటే దేశ ప్రజలను అవమానించడమేనని వారు పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్ గుప్తా, రవి రాథోడ్ మాట్లాడుతూ, ఇటువంటి వ్యాఖ్యల ద్వారా కాంగ్రెస్ తన రాజకీయ పతనాన్ని కొనితెచ్చుకుంటోందని ఎద్దేవా చేశారు. దళిత మోర్చా నాయకులు కోటమర్తి సుదర్శన్, రేగన్ ప్రతాప్ బండ్ల మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రధానిపై విమర్శలు చేయడం ఖర్గే అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు.ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద జరిగిన ఈ నిరసనలో జిల్లా నాయకులు బోయినపల్లి సురేష్, మందడపు సుబ్బారావు, మేకల నాగేందర్, మార్తి ప్రసాద్, బోయినపల్లి శేఖర్, పొట్టిమూతి జనార్దన్, పిల్లలమర్రి వెంకట్, డీకొండ శ్యామ్, మేడ సంపత్, అనగాని రామారావు అర్బన్ అధ్యక్షులు వాకదాని రామకృష్ణ , పాలేపు రాము, పొట్టిమూతి వాణి, తుమ్మ ఇందు, ఊరుకొండ ఖాదర్ , రుద్రగాని మాధవ్, బాజోజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద సంక్షేమ సంఘ ఎన్నికలలో ఏడుగురు అభ్యర్థులు పోటీ

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:** ఈనెల 29న జరగనున్న న్యాయవాద సంక్షేమ సంఘం ఎన్నికలకు సంబంధించి బుధవారంతో నామినేషన్ల గడువు ముగియడంతో మొత్తం నాలుగుడైరెక్టర్ పదవులకు గాను ఏడు గురు అభ్యర్థులు పోటీలో ఉండడంతో వారికి బుధవారం ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించారు వారికి సొసైటీ నిబంధన ప్రకారము గుర్తులు కేటాయించడం జరిగినది.ఓటింగ్ 29. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించబడును. కావున సొసైటీ సభ్యులందరూ తమ వెంట ఓటర్ గుర్తింపు కార్డు అనగా బార్ ఆసోసియేషన్ యొక్క ఐడి కార్డ్ చూపి తమ ఓటు హక్కు వినియోగించుకోగలరని ఎన్నికల అధికారులైన జి. రమేష్ కూరపాటి శేఖర్ రాజు తెలియజేశారు. ప్రతి ఓటరు తమకు ప్రాధాన్యత ఓట్లు నాలుగు ఉంటాయి కావునా నలుగురు అభ్యర్థులకు తమ ఓటు హక్కు వినియోగించు కోవచ్చునని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతం కోసం సైనికుల్లా పని చేయాలి

**- మణుగూరులో నూతన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రేగా**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:**

ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతం కోసం పని చేయాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతా రావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణం లో నూతనంగా బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని తన చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి, పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వంద శాతం వచ్చేది బీ ఆర్ ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. పినపాక నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేస్తామని ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతం కోసం పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, నూకారపు రమేష్, మాజీ జడ్పిటీసీ పోశం నరసింహారావు, కోలేటి భవాని శంకర్,మాజీ మండల అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్, సతీష్ రెడ్డి వట్టం రాంబాబు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవానికి దక్కిన విజయం

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:**

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, నిజానికి దక్కిన విజయం కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీ ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల తో మాట్లాడారు. కాలేశ్వరం ప్రాజెక్టు విషయంలో హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ అబద్ధాల రాజకీయాలకు గట్టి చెంపపెట్టు అని అన్నారు . రాజకీయ కక్షతో తెలంగాణ అభివృద్ధి చిహ్నాలపై బురదజల్లే ప్రయత్నాలు జరిగాయని అన్నారు. న్యాయస్థానం ముందు నిలవవని ఈ తీర్పు స్పష్టం చేసిందన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, నిజానికి దక్కిన విజయంగా బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయని అన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను వదిలేసి ప్రతీకార రాజకీయాలు మానుకోవాలని, తెలంగాణ అభివృద్ధి పథంలో అడుగులు వేయాలని ప్రజలు కోరుతున్నారు. అందుకే సత్యమేవ జయతేఅని ఎప్పుడు నిజమే గెలుస్తుందని అన్నారు. తొలుత కాళేశ్వరం ప్రాజెక్టు పై పెట్టిన కేసును కొట్టివేసిన సందర్భంగా మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారీ ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించి విజయోత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సీపీఐ, సీపీఎంలు సంపూర్ణ మద్దతు

**- మణుగూరు ఆర్టీసీ డిపో ముందు ధర్నా**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:**





ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సిపిఐ, సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బుధవారం మణుగూరు ఆర్టీసీ డిపో ఎదుట జేఏసీ కార్మికులు చేస్తున్న ఆందోళనలో సిపిఐ, సీపీఎం పాల్గొని మద్దతు ప్రకటించి, నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు చేస్తున్నటువంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేయాలని ,ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీ నెరవేర్చాలని,ఆర్టీసీ రంగా సంస్థను కార్మికులను ప్రభుత్వం లోవిలీనం చేస్తామన్న హామీ అమలు చేయాలని అన్నారు.ఆర్టీసీ కార్మికులకు పని భద్రత కల్పించాలని, ఆర్టీసీ కార్మికుల రెండు సవరణ ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని, కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, ఆర్టీసీ పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేయాలని అనేక డిమాండ్ సాధన కోసం ఆర్టీ సీ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఈ ఆందోళన న్యాయబద్ధమైనదని,కావున వెంటనే పరిష్కారం కోసం కృషి చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ, సీపీఎం, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:**

ఈ నెల 23న మణుగూరులో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యటించనున్నారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు అయన బుధవారం మణుగూరులో మంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పర్యటనలో భాగంగా మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని అన్నారు . ఈ పర్యటన లో భాగంగా గురువారం ఉదయం 07:30 గంటలకు తొగ్గుడెం గ్రామంలో రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించనున్న రెడ్డిస్ కళ్యాణ మండపంకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఉదయం 08:00 గంటలకు మండలం లోని లంకమల్లారంలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల అండ్ కళాశాలలో రూ. 2.70 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన డార్మిటరీ బ్లాక్ ను ప్రారంభోత్సవం చేయనున్నారు.అక్కడే ఒక కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న బిటి రోడ్డుకు పనులకు శంకుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే పాయం తెలిపారు.ఈ పర్యటనకు పినపాక నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## మణుగూరు రేగులగండి వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:**

మణుగూరు మండలంలోని కూనవరం పంచాయతీలో ప్రమాదకరంగా మారిన రేగులగండి చెరువు వద్ద భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ చూసేందుకు సుందరంగా కొండల మధ్య ప్రకృతిలో ఉన్న ఈ చెరువు లోతును ఊహించక కొందరు మద్యం మత్తులో దిగి ప్రాణాల మీదికితెచ్చుకుంటున్నారన్నారు. గడిచిన ఎనిమిది నెలల్లో ఇద్దరు మృతి చెంది వారి కుటుంబాలకు తీరని ఆవేదనను మిగిల్చారన్నారు. ఇలా ఏ కుటుంబానికి జరగరాదనే ఉద్దేశ్యంతో తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాదకరంగా ఉన్న చెరువు ముందు భాగంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.




## మొండికుంట గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్‌కు అరుదైన గౌరవం

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఏప్రిల్ 22;**



అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న పర్షిక భాస్కర్ కు అరుదైన గౌరవం లభించింది.గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. జిల్లాలో ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా ఎక్కువ మంది కూలీలకు హాజరు పంపించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను డిపిఓ సుధీర్, ఏపీడి రమణ, రాజారత్నం,అడిషనల్ పిడి రవి ఆధ్వర్యంలో సన్మానించారు. ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఎంపికై ఉన్నత అధికారుల ద్వారా సన్మానం పొందిన భాస్కర్ కు మొండికుంట గ్రామపంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య, పంచాయతీ కార్యదర్శి సంధ్య,పాలకవర్గ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఉన్న నిరుపేదలకు వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి పథకం ద్వారా పనులు కల్పిస్తూ వారికి ఆదాయం కల్పిస్తూ ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు పంపడంలో ప్రతిభ కనబరిచి అధికారుల ద్వారా సన్మానం పొంది జిల్లాలో గ్రామపంచాయతీకి పేరు తెచ్చిన భాస్కర్ ను అభినందించారు. ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి,ఏపీవో,ఎంపీడీవోల సహకారంతోనే ఈ ఘనత సాధించానని అన్నారు.

## మొండికుంటలో గ్రామసపలు తీర్మానాలు ఏకగ్రీవ ఆమోదం

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఏప్రిల్ 22;**




అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామ పంచాయతీలో సర్పంచ్ మర్రి సంధ్య అధ్యక్షతన గ్రామపంచాయతీ సాధారణ గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆదాయ వ్యయాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీలో సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం ప్రజాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తద్వారా సమస్యలన్నీ త్వరగా పరిష్కరించడానికి వీలవుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారిని కోరారు. అనంతరం గ్రామంలో వారాంతపు సంత, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు , నిర్వహణపై ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. గ్రామ పంచాయతీలో నూతనంగా 130 మీటర్ల సీసీ రోడ్డు ఏర్పాటుకు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలమల్ల శివకుమార్, పంచాయతీ కార్యదర్శి సంధ్య,వార్డు సభ్యులు రావిడి శంభారెడ్డి,రామగిరి శశిరేఖ,తోట చైతన్య, పసుల స్వరూప,గాదె మల్లిఖార్జున్,కొమరం రాము,మూతి రమణి,కొల్లు మంగమ్మ వివిధ శాఖల అధికారులు గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందుకు అభివృద్ధి దిశా నిర్దేశం

- రూ.50 కోట్లకు మంత్రి పొంగులేటి గ్రీన్ సిగ్నల్
- ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు భరోసా
- ప్రజల ముంగిటకే పాలనకు ప్రాధాన్యం

ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:



ఇల్లందు పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఎన్నికల హామీ మేరకు ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ. 50 కోట్ల నిధులను రెండు విడతల్లో త్వరలోనే విడుదల చేస్తామని ప్రకటించారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన పర్యటనలో భాగంగా మంత్రి పలు అభివృద్ధికార్యక్రమాలను ప్రారంభించారు. 10వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహప్రవేశాల్లో పాల్గొన్న మంత్రి, లబ్ధిదారుల ఇళ్లలో పూజలు నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పేదల గృహ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. "ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం.. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కొనసాగుతుంది" అని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నూతన చైర్‌పర్సన్ గదిని ప్రారంభించి, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవాభావంతో పనిచేయాలని సూచించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పారిశుద్ధం, తాగునీరు, వీధి దీపాల



సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వేసవి నేపథ్యంలో తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, కౌన్సిలర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. "ప్రజల మధ్య ఉంటేనే వారి సమస్యలు అర్థమవుతాయి. వెంటనే స్పందించి పరిష్కరించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని మంత్రి స్పష్టం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం అని, ప్రజల అవసరాలే ప్రాధాన్యత అని అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ మంత్రి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో పారిశుద్ధం, తాగునీరు, లైటింగ్‌పై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారం చూపుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజు, కమిషనర్, తహసీల్దార్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలు

గుండాల ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

లెనిన్ జయంతి, సిపిఐ (ఎంఎల్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పునస్కరించుకొని పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు గురువారం కాచనపల్లి, జగ్గు తండ, కొడవటంచ, ముత్తాపురం, మోదుగులగూడెం, నడిమిగూడెం, తూరుబాక, చెట్టుపల్లి, రేగులగూడెం గ్రామాలలో జెండాలు ఎగరవేసి సభలు, సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు, పూణెం రంగయ్య, బచ్చల సారయ్యలు మాట్లాడుతూ సిపిఐ ,సిపిఎం రివిజనిజం, వ్యతిరేకిస్తూ 1969 ఏప్రిల్22 తేదీన లెనిన్ జయంతి సందర్భంగా సిపిఐ (ఎంఎల్) పార్టీ ఆవిర్భవించి పేద ప్రజల పక్షాన అనేక అలుపెరుగని పోరాటాలు చేసిందన్నారు. ముఖ్యంగా గోదావరి లోయ పరివాహక ప్రాంతాల్లో దున్నేవానికి భూమి కావాలని నినాదంతో లక్షలాది ఎకరాలు పోడు భూములను కొట్టించి వాటి పట్టాల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించి ప్రభుత్వాల పై అలుపెరుగని పోరాటంతో ఎన్ని నిర్బంధాలు ఎదురైన వెనుకడుగు వేయకుండా రైతులకు పట్టాలు సాధించి పంచిపెట్టిన ఘనత పార్టీకి ఉందన్నారు. ఈ పోరాటాలలో భాగంగా మండలంలో



బాటన్న, కొండన్న , లింగన్న, మురళి, కాచనపల్లి అమరులు, కోటన్న,నంబూరి సీతారామారావు, నోముల పరశురాములు, సుశేన, చింత లక్ష్మి అనేకమంది తమ విలువైన ప్రాణాలను ప్రజల కోసం రక్త తర్పణ చేశారని అన్నారు. వీరి ఆశయ సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు తిప్పికొట్టేందుకు బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా, మండల నాయకులు మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, అరెం నరేష్, పర్శక రవి, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, పెండకట్ల పెంటన్న, ఇసం కృష్ణన్న,ఈసం మంగన్న, పాయం ఎల్లన్న, మానాల ఉపేందర్, మోకాళ్ళ సూర్యనారాయణ, మోకాళ్ళ రమణయ్య, తాటి రమేష్, గోగ్గల శ్రీను, భూక్య వెంకన్న, ఈసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో వైద్య శిబిరం

టేకులపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆదేశానుసారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి నేతృత్వంలోని వైద్య బృందం బుధవారం టేకులపల్లి మండలంలోని గుత్తి కోయ గుంపు గ్రామాలైన మోట్లగూడెం,సిద్ధారం నాగారపు జోగు లల్లో మలేరియా జ్వర లక్షణాల గుర్తింపు సర్వే చేయడం జరిగింది. మలేరియా ప్రభావితం అధికంగా ఉన్న ఈ గుంపులలోని ప్రజలు తరచుగా చత్తీస్ ఘడ్ ఒరిస్సా రాష్ట్రాలు వెళ్లి రావడం వల్ల మలేరియా కేసులు అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉన్న ధరిమిలా ముందస్తు మలేరియా నివారణ చర్యలలో భాగంగా తరచుగా మలేరియా గుర్తింపు సర్వేలు చేపట్టడం జరుగుతుందని దీనిలో భాగంగా ప్రతి



ఒక్కరికి రక్త నమూనాలు సేకరించడం, త్వరితగతిన మలేరియా నిర్ధారణ ఫలితాలు ఇచ్చే రక్త పరీక్షల ద్వారా మలేరియా గుర్తింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మలేరియా వ్యాధి లక్షణాలపై దానిని నిరక్ష్యంల్ల చేస్తే వచ్చే ప్రాణాపాయం పై ప్రజలకు అవగాహన కల్పించి ఏమాత్రం మలేరియా లక్షణాలు కనిపించినా నిరక్ష్యంల్ల వహించకుండా వెంటనే పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది అలాగే ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకొని



ఎటువంటి నీటి నిల్వాలు లేకుండా చేసుకొని ప్రభుత్వం అందజేసిన దోమతెరలు వాడుకోవాలని సూచించడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో ఇల్లందు సబ్ యూనిట్ అధికారి జాబిశెట్టి శ్రీనివాసరావు,మలేరియా నోడల్ ఆఫీసర్ నాగు బండి వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి,పల్లె దవాఖాన వైద్యురాలు చందన, శైలజ లు స్రవంతి, ధనసరి రాంబాబు, కవిత సారమ్మ, విజయలక్ష్మి, లక్షీ మ్రదేవి,సింగరేణి నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఘనంగా వీడ్కోలు సమావేశం

టేకులపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



టేకులపల్లి మండలం తుమ్మలచేలక ఎంపిపిఎస్ పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. 5 వ తరగతి విద్యార్థులకు, గురుకులంలో సీటు సాదించినా 4వ తరగతి విద్యార్థులకు ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.పూల్ సింగ్ ఆధ్వర్యంలో బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బద్దుతండ సర్పంచ్ బానోత్ నరేష్, టీజీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ హాజరై, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు అన్నారు. మొదటి తరగతి నుంచి ప్రతి ఒక్క విద్యార్థి మంచి అలవాట్లతో క్రమశిక్షణ పాటించి బాగా చదవాలని విద్యార్థులకు వారు సూచించారు. ప్రతిరోజు ప్రభుత్వం ఇచ్చిన సమయం ప్రకారం విద్యార్థులకు స్టడీ అవర్స్ ఉంటాయి అని వారు అన్నారు. విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రేమపాయాయతో చూసుకుంటారని ఈ సందర్భంగా వారు తెలిపారు. విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిస్తే మీ ఊరికి మీ తల్లిదండ్రులకే కాకుండా మీ ఉపాధ్యాయులు కూడా మంచి పేరును తెచ్చిపెడుతుందని వారి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ సుభద్ర, ఉ్యప సర్పంచ్ భూక్య కాంతారావు, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, మాజీ సర్పంచ్ నాగయ్య, గ్రామ పెద్దలు ఈసం చంటి, మండల కన్వీనర్ ప్రసాద్, శంకర్, సిఆర్పి బాదావత్ భాస్కర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని వినతి

**ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఇల్లందులో గత కొన్ని ఏళ్ల నుండి జర్నలిస్టులుగా కొనసాగుతున్న వారందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరుతూ బుధవారం ఇల్లెందుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఇల్లందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఇల్లందులో గత కొన్ని ఏళ్ల నుండి వివిధ పత్రికలు, చానల్ లలో రిపోర్టర్లుగా కొనసాగుతూ, మధ్యతరగతి కుటుంబాలుగా కొనసాగుతూ, కనీసం ఇండ్లు లేక కిరాయిళ్లలో ఉంటూ అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. త్వరితగతిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించడంలో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లను కేటాయించే అంశం ఉందని, త్వరలోనే జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తాడూరు శేఖర్, సీనియర్ జర్నలిస్టులు బత్తుల రాధాకృష్ణ, సరికొండ ప్రసాద్, సాధనపల్లి వివేకానంద, ధారావత్ వీరన్న, దాస్యం సురేంద్రబాబు, కల్లేపల్లి రవి, గుగులోతు రాజేష్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ ప్రతీ ఉద్యోగికి తప్పనిసరి

*అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అంశమని మండల విద్యాధికారి ప్రసాదరావు అన్నారు. స్థానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందు



తున్న రామిరెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన సభ హెచఎం పి హరిత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ రామిరెడ్డి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని నిబద్ధతతో, క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారని ఉద్యోగ బాధ్యతలను ఆధర్శవంతంగా ముగించారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యయురాలు హరిత మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు క్రమ శిక్షణను అలవర్చుటలో తన దైన శైలిలో వ్యవహరించారని, ఉపాధ్యాయులను అన్ని విషయాలలో సమన్వయ పర్చుటలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. అనంతరం రామిరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న నారంవారిగూడెంలో ప్రతిష్ఠమహోత్సవం

### పలువురికి ఆహ్వానపత్రికలు అందజేసిన కమిటీ సభ్యులు

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పాతనారంవారిగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ, ద్వజ స్తంభ, శిఖర,




గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఈనెల 26వ తేదీన అంగరంగా వైభవంగా నిర్వహించనున్నారు. ఈ నేపధ్యంలో బుధ వారం ఆలయ కమిటీ సభ్యులు అశ్వారావుపేటలోని పలువురికి ప్రతిష్ఠ ఆహ్వాన పత్రికలను అందజేశారు. తహశీల్దార్, సిఐ నాగరాజు, ఎసఐ యయాతి రాజు తదితరులను కలుసుకొని ప్రతిష్ఠ మహోత్సవానికి ఆహ్వానించారు.

## సాత్విక్ కు అభినందనల వెల్లువ

*అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు సాధించిన సిద్ధాంతపు సాత్విక్ సాయి కుమారాచార్యులును బుధవారం ఘనంగా సన్మానించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఇఓ ప్రసాదరావు, అశ్వారావుపేట కాంప్లెక్సు ప్రధానోపాధ్యయురాలు హరిత, పాఠశాల ఉపాధ్యాయులు సాత్విక్ ను ఘనంగా సత్కరించి నగదు బహుమతిని అందచేశారు. సాత్విక్ చిన్నప్పటి నుండి క్రమశిక్షణతో చదివి వికెడివిఎస్‌రాజు జూనియర్ కాలేజిలో ఇంటర్మీడియట్ చదువుతూ రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని అన్నారు. ద్వితీయ సంవత్సరంలో కూడా అత్యధిక మార్కులను సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గుబ్బలమంగమ్మ తల్లిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్

*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండల శివారు అటవీప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీ



గుబ్బలమంగమ్మ తల్లి ఆలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ సందర్శించారు. కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు అందుతున్న సౌకర్యాల గురించి అధికారులను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిపిఓ వెంకటేశ్వరావు, విఆరఏ రాము, విజయ్, ఆరఐ క ష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేట వైద్యశాలను తనిఖీ చేసిన కాయకల్ప టీమ్

*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

స్థానిక ప్రభుత్వ వైద్యశాలను కాయకల్ప ఎక్స్‌ర్టనల్ అసెస్మెంట్ టీమ్ డాక్టర్ రఘు పూజారి, డాక్టర్ జోత్స్న బృందం సభ్యులు బుధారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు హాస్పిటల్లో రోగులకు అందుతున్న పలు సౌకర్యాలు, వ్యాక్సినేషన్ కి సంబంధించిన వివరాలు



ల్యాబ్, నర్సింగ్ సేవలు, మెడికల్ రికార్డ్స్, డాక్టర్స్ పనితీరు, జనరల్ పీడియాట్రిక్ వార్డ్, డెంటల్ సర్వీసెస్, లేబర్ రూమ్ ఆపరేషన్ థియేటర్, పోస్టుమార్టం, డయాలసిస్ సౌకర్యాలు మొదలైన అన్ని రికార్డ్స్ పరిశీలించి రోగులతో మాట్లాడారు. 30 పడకల ఆసుపత్రి లో పేషెంట్స్ కి అందుతున్న స్పెషలిస్ట్ సేవలు, డయాలసిస్ సర్జరీ సేవలపట్ల డాక్టర్స్, నర్సింగ్ ఆఫీసర్స్ సేవల పట్ల రికార్డ్స్ నిశితంగా పరిశీలించి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అశ్వారావుపేట హాస్పిటల్ కాయకల్ప అవార్డుతో సరిపెట్టుకోకుండా ముస్కాన్ అవార్డ్, ఎంక్వైష్ అవార్డు కూడా అందుకోవాలని ఆకాంక్షి ంచారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న ఏకో ఫ్రెండ్లీ మొక్కలు చూసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిహెచఎస్ రవి బాబు, మెడికల్ సూపరింట్‌డెంట్ డాక్టర్ రాధా రుక్మిణి, పలువురు స్పెషలిస్ట్ డాక్టర్స్, నర్సింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారెకు మల్లాయిగూడెం సర్పంచ్ వినతి

*దమ్మపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు మల్లాయిగూడెం గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలపై సర్పంచ్ బుధవారం వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారెను సర్పంచ్ సంగం వెంకటమ్మ దుర్గారావు కలుసుకొని పంచయతీలో అంగన్‌వాడీ స్కూల్ బిల్డింగ్, సిసి రోడ్లు మంజూరి చేయాలని వినతిచేసుకున్నారు. వీటిపై ఎమ్మెల్యే జారె సానుకూలంగా స్పందించి పంచాయతీ అభివ ద్ధికి తోడ్పడతానని తెలిపారు.






## పైడిపై రావు ఘాటు వ్యాఖ్యలు

*దమ్మపేట, రూరల్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

:ప్రజా నాయకుడు పువ్వాడ అజయ్ కుమార్ పై ఆరోపణలు చేసే అంత స్థాయినిది కాదని మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పై మాజీ సొసైటీ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. 30 సంవత్సరాలు తుమ్మల తో ఉండి ఏనాడు వార్డు సభ్యులు కాలేదని, పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా ఉన్నప్పుడు నీకు బి.ఆర్.ఎస్ పార్టీ బీ ఫారం ఇచ్చి జడ్పిటిసిగా గెలిపించిందన్నారు.



2004 నుంచి నేటి వరకు నువ్వు ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓటమి నిజం కాదా అని ప్రశ్నించారు. అలాంటి నువ్వు ప్రజాక్షేత్రంలో ఓటమి ఎరుగని హరీష్ రావు లాంటి నేతను విమర్శించే స్థాయి నిది కాదన్నారు. అసలు నువ్వు ఏ పార్టీలో ఉన్నావో నీకైనా తెలుసా అన్నారు. మీ గురువు పై నీకు అంత ప్రేమ ఉంటే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆనాడే మరో పార్టీలోకి వెళ్లాల్సిందన్నారు. ఆనాడు పార్టీ మారకుండా అమాయకులు అయిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు ఓటమికి కుట్రలు చేసి ఈనాడు మీ స్వలాభం కోసం అధికార పార్టీ తరఫున వకల్తపుచ్చుకున్నావా అని ఘాటు విమర్శలు గుప్పించారు. నువ్వు ఏ పార్టీనో చెబితే నీతో చర్చకు, అభివృద్ధిపై ఆధారాలతో వచ్చి మీ నోళ్లు ముగించడానికి గ్రామస్థాయి నాయకులు చాలు అన్నారు. 10 సంవత్సరాల రైతుబంధు అనుభవించారు, అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఎవరు కట్టించారు మతిభ్రమించి మాట్లాడుతున్నారా అన్నారు. మీ స్వార్థం కోసం అభివృద్ధి చేసిన వారిపై అవాకులు, చావకులు పేలుతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటావ్ అని హెచ్చరించారు.

## ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య బవనలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆర్టీసీ కార్మికులు సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు న్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆర్టీసీ కార్మికుల ఈ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఆర్టీసీ సమ్మె ఉధృతంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సందర్భంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఏర్పాట్లు పేరుతో సమ్మెను విచ్చిన్నం చేయడానికి పోలీసుల సహాయంతో బస్సులు రోడ్లపై కి తీసుకురావడానికి చూస్తుందని అన్నారు. ఆర్‌టిసిని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేయాలని, గతంలో రద్దయిన కార్మిక సంఘాలను పునరుద్దరించాలని, రెండవ వేతన సవరణ పిఆర్‌సి ని అమలు చేయాలని, విశ్రాంత ఉద్యోగులకు రావలసిన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కేసుపాక నరసింహారావు, నందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్కే పురం పాఠశాల ఉపాధ్యాయులకు ఎవిరి చైల్డ్ రీడ్ కార్యక్రమ ప్రశంస అవార్డు లు

### అభినందించిన ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు

కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం రామకృష్ణాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు రత్న కిరణ్, ఉపాధ్యాయు రాలు సుశీల ఎవిరి చైల్డ్ రీడ్ కార్యక్రమంప్రశంస అవార్డులను అందుకున్నారు.ఖ మ్మం ఎస్ఆర్ గార్డెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని అధ్యక్షతన జరి గిన



ఎవిరి చైల్డ్ రీడ్ ప్రశంస అవార్డ్స్ కా ర్యక్రమం లో వారికి అవార్డులను ప్రధానం చేశారు.కార్యక్రమమును విజయవంతంగా అమలు చేసి నిర్దేశించిన లక్ష్యాలను సా ధించి ఆదర్శంగా నిలిచినందుకు అవా ర్డును జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతుల మీదుగా అందుకోవటం జరిగిం ది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మాట్లాడుతూ ఆరు నెలల్లో పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రతి పిల్లవాడు ఇంగ్లీష్ చదివే విధంగా చేపట్టిన కార్యక్ర మంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో ప్రత్యేక ప్రణాళికలతో విద్యార్థులందరూ ఇంగ్లీష్ చదివే విధంగా కృషిచేసి జిల్లాలో నే ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చే విధంగా కృషి చేశారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ, సీఈఓ దీక్ష రైనా,డీఈవో చైతన్య జైని, మండల విద్యాశాఖ అధికా రి జి.వెంకట్, కామేపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం ఏ.శైల పాల్గొన్నారు.కాగా ఎవరీ చైల్డ్ రీడ్ కార్యక్రమం ను విజయవంతంగా అమలు చేసి ఆదర్శంగా నిలిచినందుకు జిల్లా క లెక్టర్, అడిషనల్ కలెక్టర్ ప్రశంస అవార్డు లను ప్రధానం చేయడం పట్ల ప్రజా ప్రతి నిధులు, అధికారులు, ఉద్యోగులు, వి ద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రా మస్తులు హర్షం వ్యక్తం చేశారు.పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చినందుకు ఉ పాధ్యాయులను వారు ఈ సందర్భంగా అభినందించడం జరిగింది.

## మొక్కజొన్న రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరు.

### 24వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ ముట్టడి.

### కొనుగోలు కేంద్రాలు పెంచాలని డిమాండ్.ముఖ్య నేతల హాజరు.

ఏన్కూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :

మొక్కజొన్న రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ..బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ పిలుపు మేరకు ఈ నెల 24వ తేదీన ఉదయం10:00 గంటలకు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్న ట్లు..బిఆర్ఎస్ పార్టీ ఏన్కూరు మండల అధ్యక్షుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరా వు తెలిపారు.మండల కేంద్రమైన ఏనుకూరులో ఏర్పాటు చేసిన సమావేశం లో వాసిరెడ్డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న సాగు పెరిగినప్పటికీ తగినన్ని కొనుగోలు కేంద్రాలు లేక పోవడంతో రైతులు విలవిలలాడుతూ..రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోతున్నారని ఆయ న ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచి..కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించి..మంచి మద్ద తు ధర అందించాలని డిమాండ్ చేశారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కు మార్..ఎంపీ వద్దిరాజు రవిచంద్ర..మాజీ పార్లమెంటు సభ్యులు నామా నాగే శ్వరరావు తదితర ముఖ్య నేతలు హాజరు అయ్యి రైతుల పక్షాన నిలబడి.. బీఆర్ఎస్ పోరు కార్యక్రమంలో పాల్గొంటారని..రైతులు..బీఆర్ఎస్ పార్టీ శ్రేణు లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్య క్రమంలో వైరా నియోజక వర్గ బీఆ ర్ఎస్ నాయకులు బాదావత్తు బాలాజీ,కా శీము,యండ్రాతి మోహన్ రావు, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాల పరిస్థితి ఎలా ఉంది..?

### వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్.

ఏన్కూరు, ఏప్రిల్ 22, ప్రభాత వార్త :

ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో నిధులు ఇచ్చి..పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని వైరా ని యోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని కమ్మవారి కళ్యాణ మండపం



నందు..మండల వి ద్యా సమీక్ష సమావేశంలో ఆయన వివిధ పాఠశాలల పురోగతిపై ఆయా పా ఠశాలల అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు..ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.మీ గ్రామంలోని పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కింద ని ధు లు మంజూరు చేశానని..ఆ పనులు ఎంత వరకు వచ్చాయని..పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులను రాందాస్ నాయక్ అడగడంతో మీ పాఠశాలకు ఎన్ని నిధులు వచ్చాయని..పాఠశాలకు వచ్చిన నిధులతో ఏ విధంగా అభి వృద్ధి చేశారు అని ఆయన అడగగా..పనులు జరగలేదని తెలిపారు.దీంతో రాందాస్ నాయక్ సభ వేదిక నుండి ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్ మాట్లా డారు.మండల పరిధిలోని ఇందిరానగర్ కాలనీ లో పాఠశాల పనులు ఎంత వరకు వచ్చా యి..పనులు ఎందుకు పెండింగ్లో ఉన్నాయి అని ఆయన అడ గగా..మే 30వ తేదీ లోపు పాఠశాల పెండింగ్ పనులు పూర్తి చేసి..పాఠశాల ను అప్ప చెబుతామని ఇంజనీరింగ్ శాఖ అధికారులు సమాధానం చెప్పడం తో ఆరోజు స్కూల్ ను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపా రు.

## నామా శ్రీనివాసరావు కుటుంబానికి అండగా ఉంటా..

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కొణిజర్ల ఏప్రిల్ 22 ప్రభాత వార్త

:వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లి లైట్‌వెయిట్ బ్రిక్స్ ఫ్యాక్టరీ పై నుండి ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన లాలాపురం గ్రామానికి చెందిన నామా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను వైరా ఎమ్మెల్యే రాందాస్



నాయక్ బుధవారం పరామర్శి ంచారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే, ప్రభుత్వం ద్వారా అందించే ఇందిరమ్మ ఇల్లు పథకం కింద వారికి ఇల్లు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. కుటుంబ పరిస్థితులను తెలుసుకొని, అవసరమైన సహాయం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు, రాంపూడి రోషయ్య, వివిధ పార్టీల నాయకులు సంక్రాంతి నర్సయ్య, చింతని ప్పు చలపతి, చింతని ప్పు ప్రసాద్, పాసంలపాటి రవి ఆనంద రావు పాల్గొన్నారు.అనంతరం మృతుడి భార్య రాజేశ్వరి, కుమారులు సాయి, శశిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

## వైరా మార్కెట్ యార్డు లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే.

వైరా ,ఏప్రిల్ 22 ,ప్రభాతవార్త:

వైరా మార్కెట్ లో బుధవారం రాత్రి డి సి ఎం ఎస్ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. మార్కెట్ లో రైతులు గత 20,25 రోజులుగా ధాన్యం ఆరబెట్టుకుని అమ్మకానికి సిద్ధంగా ఉన్నారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని కూడా అధికారులు హామీ ఇవ్వక పోవటం తో మంగళవారం మార్కెట్ యార్డు ఎదురుగా రైతు సంఘం ఆద్వర్యం లో రాస్తారోకో చేశారు. వైరా ఎస్ ఐ చొరవతో తాసీల్దార్ సి హెచ్ సురేష్ బాబు ను రాస్తారోకో పిలిపించి రైతు సమస్యకు పరిష్కారం ఏంటని అడిగారు. వెంటనే తాసీల్దార్ సురేష్ బాబు జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్ లో సంప్రదించి 23 వ తేదీ నాటికి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వటం తో రైతులు రాస్తారోకో విరమించారు. తాసీల్దార్ హామీ ఇచ్చినట్లు గానే బుధవారం డి సి ఎం ఎస్ ఆద్వర్యం లో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, బుధవారం రాత్రి ఎమ్మెల్యే రాందాస్ నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ బొర్ళ గంగారావు తో కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయాధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






## మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినసర్పంచ్

కారేపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త

సింగరేణి మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రొట్టమాకురేవు గ్రామంలో రేగులగూడెం గ్రామ సర్పంచ్ ఈసం మోతి వీరస్వామి బుధవారం మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. రొట్టమాకురేవు గ్రామానికి చెందిన 8 వార్డు ఇరుప నరసింహారావు, ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ,మంచినీటి చల్లివేంద్రాన్ని,ఏర్పాటు



చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు అడ్డగోడు ఐలయ్యలు మాట్లాడుతూ మండుటెండల్లో రహదారిపై ప్రయాణించేవారుకోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నట్లుతెలిపారు.ఈ గ్రామం మీదుగా 10 గ్రామాల ప్రజలు సింగరేణి మండల కేంద్రానికి రోజువారి పనుల కోసం వస్తూ వెళ్తూ ఉంటారన్నారు. వేసవికాలంలో మంచినీటి సౌకర్యం కల్పించడం వలన సర్పంచికి ఉప సర్పంచ్ కి ఈ గ్రామాల ప్రజలు అభినందనలు తెలియజేశార. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ ఈసం రవికుమార్,బొర్రా స్వామి, ఇరప రామకృష్ణ, సోలం రాజేష్, ఇరుప శ్రీనివాస్ ఇరప వెంకటేశ్వర్లు తాటి నాగేశ్వరరావు గ్రామ పెద్దలు అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

### శంకుస్థాపన చేసిన సర్పంచ్ రాఘవులు...

కారేపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త



సింగరేణి మండలంగుట్ట కింది గుంపు గ్రామపం చాయతీ పరిధి లోని ప్రభుత్వ పాఠశాలలో 5 లక్షల వ్యయ ంతో ప్రహరీ గోడ నిర్మాణానికి సర్పంచ్ రాఘవులు శంకు స్థాపన చేశారు.ఈ సంద ర్భంగా సర్పంచ్ ఉండం రాఘవులు మాటా ్లడుతూ..పాఠశాల అభివృద్ధి గ్రామ అభివృద్ధికి మూలస్థంభమని పేర్కొ న్నారు.విద్యార్థులకు భద్రత కల్పించేందుకు ప్రహరీ గోడ నిర్మాణం ఎంతో అవసరమని తెలిపారు.గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని అన్నారు.ప్రహరీ గోడ నిర్మాణానికి డియం ఎఫ్ టి నిధులు మంజూరు చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్వీన్ ఖాసీం,గ్రామపంచాయతీ కార్యదర్శి నారాయణరావు,జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్,ఈసం లక్ష్మీ ్మనర్సు,వార్డు సభ్యులు,గ్రామస్తులు స్థానిక నాయకులు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పాకల గూడెంలో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్..

**సత్తుపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకు తీవ్ర రూపం దాల్చితుండటంతో ప్రజలకు దాహార్తి తీర్చటానికి సత్తుపల్లి మండలం పాకల గూడెం గ్రామంలో సర్పంచి ధారావత్ సునీత కృష్ణ, ఉప సర్పంచ్ చిన్న శెట్టి మాధవరావు లు బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. సత్తుపల్లి టు చింతలపూడి వైపు వెళ్లే ప్రధాన రహదారి మీద ఉన్న పాకల గూడెం గ్రామంలో వచ్చే పోయే ప్రయాణికులకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని వేసవికాలం పూర్తి అయ్యేంతవరకు చల్లటి మంచినీటి నీ ప్రజలకు



అందించినట్లు సర్పంచ్, ఉప సర్పంచ్లు సునీత కృష్ణ, మాధవరావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ ప్రముఖులు మల్లీ శెట్టి శ్రీనివాసరావు గుమ్మల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు సదుపాయాలు కల్పించిన సర్పంచ్...

**సత్తుపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలంలో జరుగుతున్నఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా ఇబ్బందులు కలక్కుండా బేతపల్లి సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ ( అమ్ములు) బుధ వారం సదుపాయాలు కల్పించారు. ఈ సందర్భంగా పనులు చేస్తున్న ప్రదేశంలో టెంట్ హౌస్ తో పాటు మంచినీటి కాన్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను, ముందు జాగ్రత్తగా కూలీలకు సర్పంచి అమ్ములు సదుపాయాలు కల్పించారు. ఉపాధి హామీ కూలీలు ఈ అవకాశం కల్పించినందుకు సర్పంచి అమ్ములను



అభినందించారు.

## పెరటి కోళ్లు పంపిణీ చేసిన ఎఎంసి చైర్మన్...

**సత్తుపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆదేశాలు మేరకు ఐఫ్సి ఆధ్వర్యంలో మహిళలకు పెర టి కోళ్లను బుధవారం పంపిణీ చేసిన ఎఎంసి చైర్మన్ దోమ ఆనందబాబు. ఈ కార్యక్రమంలో దోమ పిడి శ్రీరామ్, సర్పంచి తాటి ఈశ్వరి, ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఏపిఎం జ్యోతి ప్రసన్న, సీసీలు విక్టర్ పాల్, రామారావు, ఎన్జీవో వాసన్, మోహన్ కృష్ణ, సాయి లీల, స్థానిక నాయకులు ప్రజలు, హాజరయ్యారు.



## సర్పంచ్ పెళ్లి రోజు సందర్బంగా రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణి

**కల్లూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**

ఆదర్శ పుణ్య దంపతులు పేరువంచ గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి దంపతుల 50వ పెళ్లి రోజు వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. సందర్బంగా వారు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆ భగవంతుని దీవెనలు, గ్రామ ప్రజల ఆశీస్సులు ప్రతి నిత్యం ఉండాలని యువ నాయకులు పరిమి భరత్ కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో కోట ఉపేంద్ర, వనమా వెంకటేశ్వరావు (మిల్లు శ్రీను ) తదితరులు పాల్గొన్నారు.



## యూనివర్సల్ లో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్

**తల్లాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** తల్లాడ యూనివర్సల్ విద్యాలయంలో సమ్మర్ క్రికెట్ క్యాంప్ ను పాఠశాల డైరెక్టర్ మేరీ సోఫియా, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మతీన్ లు బుధవారం ప్రారంభించారు. బీసీసీఐ గుర్తింపు పొందిన కోచ్ నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కోచింగ్ క్యాంప్ 50 రోజులు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కోచింగ్ క్యాంపులో బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ నేర్పిస్తారని ఆయన అన్నారు.ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు ప్రాక్టీస్ ఉంటుందని కోచ్ నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ సదుపాయం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. ఆసక్తిగలవారు 90006 96047 ఫోన్ నెంబర్ లో కోచ్ నాగేశ్వరావు ను సంప్రదిచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బాలుర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మతీన్ , రాము, యాకోబు, మోహన్, మనీషా, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె... పలు పార్టీలు మద్దతు...

- డిపోకే పరిమితమైన బస్సులు....
- ఇక్కట్లు కు గురైన ప్రయాణికులు....

**సత్తుపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ నాయకులు ఇచ్చిన పిలుపులో భాగంగా సత్తుపల్లి డిపోలో ఆర్టీసీ కార్మికులు బుధవారం సమ్మెకు దిగటంతో డిపోకే బస్సులుపరిమితమయ్యాయి. బస్సులుడిపోకే పరిమితం కావటంతో ప్రయాణికులు దూర ప్రాంతాలకు వెళ్ళడానికి తీవ్రఇబ్బందులకుగురయ్యారు. తమ 32సమస్యలు పరిష్కరించాలని డిపో ముందు ఆర్టీసీ కార్మికులు విధులకు హాజరు కాకుండా సమ్మెకు దిగటంతో వీరికి బిఆర్ఎస్, సిపిఐ, బిజెపి, పార్టీల నాయకులు పూర్తి మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో విఫలమయ్యారని మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు, బిఆర్ఎస్ మండల యువనేత వల్లభనేని పవన్ లు పేర్కొన్నారు. న్యాయమైన కోరికల కోసం ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు తమపార్టీపూర్తిమద్దతిస్తుందని వారు తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్స్, మల్లూర్ అంకం రాజు, షేక్ చాంద్ పాషా, నరుకుల శీను పూజలరవి, వెంకటేశ్వరావు, గాద సురేష్ , లు పాల్గొని మద్దతు ఇచ్చారు.న్యాయమైన కోర్కెల కోసం సమ్మెకు దిగిన ఆర్టీసీ కార్మికులకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, ఏఐటీసీ నాయకులు నిమ్మగడ్డ రామకృష్ణ, కార్మికులకు మద్దతు పలికి సమస్యల పరిష్కరించేంతవరకు తాము కార్మికులకు మద్దతు ఇస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. న్యాయమైన కోర్కెల కోసం ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగటంతో వారి



కోరికలు తీర్చాలని బిజెపి పార్టీ పూర్తి మద్దతు తెలిపింది. ఆ పార్టీ పట్టణ అధ్యక్షా,కార్యదర్శులు బానోతు విజయ్, మంద విజయ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు చీకటి వసంతరావు, డాక్టర్ పెద్దిరాజు సాయి యాదవ్, బట్టి శివ, లు పూర్తి మద్దతు పలికారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే అంతవరకు తాము పూర్తి మద్దతిస్తామని వారు ప్రకటించారు.




## చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలు పునాదులు

**తల్లాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**



పోషక విలువలతో కూడిన ఆహారాన్ని చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తూ చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలు పునాదులుగా నిలుస్తున్నాయని తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అన్నారు. బుధవారం తల్లాడ మేజర్ పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం సర్పంచ్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పుట్టే పిల్లలకు జన్యుపరమైన సమస్యలు రాకుండా, భవిష్యత్తులో పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా మానసికంగా దృఢంగా ఉండేందుకు గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి సెంటర్ల ద్వారా బలమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. జీరో నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్లలో చేర్పించాలని తద్వారా తల్లిపాలుతో పాటు అంగన్వాడి సెంటర్ లో అందించే పోషక విలువలు ఉన్న ఆహారాన్ని పిల్లలకు అందించాలని కోరారు. అంగన్వాడి బిల్డింగ్ కు అనువైన స్థలాన్ని ఎన్టీఆర్ కాలనీలోని పరిశీలిస్తున్నామని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని కొద్ది రోజుల్లోనే స్థల సమస్యను పరిష్కారం చేసుకొని బిల్డింగ్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 15 రోజులు జరగనున్న పోషణ పక్వాడ కార్యక్రమం గురించి ఏ సీ డీ పీ ఓ నవ్య శ్రీ, సూపర్వైజర్ రోజా అరుణకుమారి గర్భిణులకు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, అంగన్వాడీ టీచర్ శైలజ, బాలింతలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్నకు సన్మానం

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:** ఖమ్మం పట్టణానిక చెందిన న్యాయవాది



పమ్మీ రవి కి దళిత రత్న అవార్డు వచ్చిన సందర్భంగా బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యడ్లపల్లి రమేష్ అద్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యకమంలో షేక్ జానీమియా కొప్పుల రవికుమార్ కార్యవర్గ సభ్యులతోపాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు

# రైతుల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

:రైతుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. బుధవారం నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ముజ్జుగూడెం గ్రామ సమీపం లోని బౌద్ధస్తూపం దగ్గర ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. నాడు వరి వేస్తే ఉరి అన్న పాలకులకు భిన్నంగా, నేడు సన్న వడ్ల సాగును ప్రోత్సహిస్తూ మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500లు బోనస్ చెల్లిస్తున్నామని చెప్పారు. రైతులు పండించిన పంటను విక్రయించిన వెంటనే, ఆలస్యం లేకుండా వారి ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నామని చెప్పారు.ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు ఇచ్చిన ప్రతి మాటను ప్రభుత్వం నెరవేరుస్తోందని ఆయన చెప్పారు. గత పాలకులు ఐదేళ్లలో చేయలేని రుణమాఫీని, తమ ప్రభుత్వం కేవలం ఆరు నెలల్లోనే రూ.21 వేల కోట్లు విడుదల చేసి 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసిందని ఆయన గుర్తు చేశారు. గతంలో రైతు బంధు కింద రూ.10 వేలు అందిస్తే, ప్రస్తుతం రైతు భరోసా ద్వారా రూ.12 వేలు అందిస్తున్నామన్నారు.రైతులు పండించిన పంటను భద్రపరుచుకునేందుకు వీలుగా రాష్ట్రంలో గోదాముల సామర్థ్యాన్ని 200 శాతం మేర పెంచేలా కార్యాచరణ రూపొందించినట్లు ఆయన చెప్పారు. ప్రైవేటు రంగానికి దీటుగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కోల్డ్ స్టోరేజీలను నిర్మించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించి చెప్పారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, నెల్లూరి భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, మైసా శంకర్, నంబూరి రామారావు, జెర్రిపోతుల అంజని, పసుపులేటి ఉపేందర్, మామిడి వెంకన్న, వేగినాటి లక్ష్మీ ్మ నరసయ్య, కొమ్మూరి నరేష్, కొలికపొంగు సీతారాములు, మానుకొండ దుర్గారావు, గుండా బ్రహ్మం, కడియాల నరేష్, మంకెన వెంకటేశ్వరావు, వాకా శ్రీనాథ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు జ్యోతి, బోయిన వేణు, కట్టేకోల నాగార్జున, కుక్కల నరేష్ తదితరులు పాల్గొన్నారు



# ఎవ్రీ చైల్డ్ రీడ్స్ లో ఉత్తమ పాఠశాలగా లింగారాంతండా

## కలెక్టర్ అనుదీప్ చేతులమీదుగా అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్

కూసుమంచి, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త) :

ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో కూసుమంచి మండలంలోని లింగారాం తండా ప్రాథమిక పాఠశాల జిల్లాలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైంది.ప్రాథమిక పాఠశాల స్థాయిలో ప్రతి విద్యార్థి ఇంగ్లీష్ పై పట్టు సాధించాలనే లక్ష ్యంతో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు




నల్లమల ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ వహించి గిరిజన తండాకి చెందిన విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చి దిద్దారు.ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన చేస్తూ విద్యార్థులు స్వతహాగా ఇంగ్లీష్ అక్షరాలను గుర్తించడం తుదపరి పదాలను,వాక్యాలను చదవడం వచ్చేలా నైపుణ్యాలను సాధించారు.ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో లింగారాం తండా పాఠశాల సత్ఫలితాలను సాధించి జిల్లాలో ముందు వరుసలో నిలిచింది.మంగళవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్,ఉపాధ్యాయురాలు కవితను ప్రత్యేకంగా అభినందించి ఉత్తమ పాఠశాల అవార్డును అందజేశారు. పాఠశాలకు ఉత్తమ అవార్డు రావడం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను అభినందించారు.

# విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత

నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

కట్టుకాచారం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకుఅదే గ్రామానికి చెందిన కోటూరు వెంకటేశ్వర్లు, ఏటుకూరి పుల్లయ్య కుటుంబ సభ్యులు బుధవారం విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అలాగే, విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ లను వారు



అందజేశారు. ప్రభుత్వ బడికి వారు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. ఈ నగదు ప్రోత్సాహకాలు, మెరిట్ స్కాలర్షిప్ లను ఏయంఓ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మొత్తం 40 మందికి గాను ప్రతీ ఏటా రూ.1,000 చొప్పున ఇదే మాదిరిగా అందించనున్నట్లు దాతలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం నరేందర్, కట్టుకాచారం గ్రామ సర్పంచ్ సైదులు, మాజీ సర్పంచ్ కోటి శ్రీనివాసరావు, దాతలు ఏటుకూరి వెంకయ్య, సునందాదేవి, శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి కిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాసు, ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్, రఫీయుద్ధన్, నారాయణరావు, కళ్యాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కెప్టెన్ బంజర లో చేతి పంపులకు మరమ్మతులు సర్పంచ్ అరెం అచ్చమ్మ

కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మంచినీటి చేతిపంపులకు సర్పంచ్అరెం అచ్చమ్మ ఆధ్వర్యంలో బుధవారంమరమ్మతులు నిర్వహించారు.వేసవికా లం దృష్ట్యా హ్యాండ్ బోర్లకు రిపేరు పనులు నిర్వహించడం జరిగింది.వేసవి లో అందరికీ త్రాగునీటిని అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీ ్మనారాయణ, పంచాయతీ సిబ్బంది,స్థానికులు పాల్గొ న్నారు.తొలుత పంచాయతీ సిబ్బంది మంచినీటి ట్యాంకులలో క్లోరినేషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ్ లాల్, పంచాయతీ సిబ్బంది రామకృష్ణ, జె.రమేష్, మిషన్ భగీరథ లైన్మెన్ బొరిగొర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






# ముజ్జుగూడెం వద్ద మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

## వార్త కు స్పందన

నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

ఎట్టకేలకు ముజ్జుగూడెం గ్రామ సమీపం లోని బౌద్ధ స్తూపం వద్ద మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతుల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఖిదళారుల సిండికేట్ తో మొక్కజొన్న రైతుల విలవిలఖి అనే శీర్షికతో ఈనెల 21వ తేదీన వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక


వార్త
దళారుల సిండికేట్ తో
మొక్కజొన్న రైతు విలవిల



శ్రద్ధతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దీంతో ఈ ప్రాంత మొక్కజొన్న రైతాంగం సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో నిరసన ఆందోళన, ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం

నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు బుధవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు నిరసన ఆందోళన నిర్వహించారు. అలాగే, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే దిష్టిబొమ్మను వారు దగ్ధం చేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్,మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, యవ మోర్చా తంగేళ్ల సతీష్, ఉపాధ్యక్షులు కొండా హర్షవర్ధన్, గోపి, మండల నాయకులు పిట్టల సూరిబాబు, సురేపల్లి జ్ఞానరత్నం, ఎలిగేటి గిరి, ఎలిగేటి వెంకట్, అనిల్, మూడు రమేష్, శ్రీనివాస్, నారాయణ, గెల్లా చక్రపాణి, దారావత్ వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# దిమ్మతిరిగి మైండ్ బ్లాక్

**అశ్వారావుపేట అల్లకల్లోలం**

**జాతీయ రహదారిపై 10 మీటర్ల సెట్‌బ్యాక్ తప్పదు**

**బఫర్‌జోన్ 2 మీటర్ల అదనం**

**వరంగల్ నుంచి తిరిగొచ్చిన భవన నిర్మాణ ఫైళ్ళు**

**మున్సిపాలిటీ అనుమతులకు ఇరిగేషన్ కొర్రీలు**

**వీధినపడ్డ ఎల్ఆర్ఎస్ ధృవీకరణ పర్వం**

**ఖమ్మం జాతీయ రహదారిపై నిర్మాణాల్లో గందరగోళం**

**నీటిపారుదల లెక్కల ప్రకారం 5 మీటర్లు వదలాల్సి వస్తున్నది**

**ఇప్పటికే మున్సిపాలిటీ 3 మీటర్లకు ఆమోదించింది**

**నిర్మాణం పూర్తయిన వాటిని ఇప్పుడేం చేస్తారు**

**భవిష్యత్ భవనాల సంగతేంటి**

**నిర్భయంగా లంచాలడిగిన ఆ అధికారి ఎవరు**

**సర్టిఫై చేసే హోదా ఎఈ కి ఉంటుందా**

అశ్వారావుపేట/ప్రభాతవార్త

ఓ వ్యాపార భవన నిర్మాణ విషయంలో అశ్వారావుపేట ఇరిగేషన్ ఎఇఇ జారీ చేసిన తాజా "స్టామ్ డ్రెయిన్ బఫర్‌జోన్" ధృవీకరణ ఖమ్మం జాతీయ రహదారిపై కల్లోలానికి దారి తీసింది. సర్వే నెంబర్ 1172లో ప్లాట్ నెంబర్: 7 కి సంబంధించిన వ్యవహారం ఇప్పుడీ సంక్షోభానికి తెరలేపింది. ఈమధ్యన ఈ మార్గంలో ఆర్అండ్‌బి వారు సెంట్రల్ లైటింగ్ పనుల్లో భాగంగా పక్కా డ్రెయిన్ ని నిర్మించారు. "ఎకె గ్రాండ్" రెస్టారెంట్ మొదలుకుని పేరాయగూడెం వైపు వచ్చే దారి వెంబడి ఇప్పుడిప్పుడే కమర్షియల్ కాంప్లెక్స్‌ల అభివృద్ధి వేగం పుంజుకుంది. ఇదిప్పుడు మున్సిపాలిటీ కాబట్టి భవన నిర్మాణ నిబంధనలు కూడా అంతే పగడ్బందీగా ఉన్నాయి. విధిగా "ఎల్ఆర్ఎస్" తీసుకోవడం., ప్లాన్అప్రూవల్లో ఖచ్చితత్వం పాటించడం ఇలాంటివన్నమాట. ఐతే ఇప్పుడొక చిక్కొచ్చిపడింది. ఇద్దరు వ్యక్తులు ఇదే ప్రదేశంలో కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి మున్సిపాలిటీకి దరఖాస్తు చేసుకుంటే అది కొద్దినెల్లుగా అప్రూవల్‌కి నోచుకోలేదు. అనేక కొర్రీలతో ఆ ఫైల్ అటూఇటూ తిరుగుతున్నది. కాగా "ఎల్ఆర్ఎస్" కి సంబంధించిన సాంకేతిక అంశమే ఆటంకమవుతున్న విషయాన్ని దరఖాస్తు దారులు గుర్తించి ఆమేరకు దాన్ని సరిచేసుకునేందుకు యత్నించారు. ఇరిగేషన్ అధికారుల ధృవీకరణలు అవసరపడ్డాయి. దీంతో వీరు స్థానిక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని ఆశ్రయించగా., ఆయన జారీ చేసిన ర్యాటిఫికేషన్ ఇప్పుడు తత్తిమా వారందరి నెత్తినా పిడుగులు కురిపిస్తున్నది. విషయమేమంటే., పై పంక్తిలో చెప్పినట్లు ఆర్అండ్‌బి నిర్మించిన డ్రెయిన్ నుంచి లోపలికి "2మీటర్ల బఫర్‌జోన్" గా ఎఇఇ ధృవీకరిస్తూ సర్టిఫై చేశారు. నిర్మాణ అనుమతికోసం తంటాలు పడుతున్న సదరు వ్యక్తులు దీన్నే



ఫైల్ చేసి పైఅధికారుల అనుమతుల కోసం పంపితే.., మళ్ళీ ఫైల్ పెవిలియన్‌కి తిరిగొచ్చింది. ఇప్పటికే విసిగిపోయిన బాధితులు ఏం జరిగిందా అని పరిశీలించుకుంటే., ఇరిగేషన్ ఎఇ ఇచ్చిన సర్టిఫికెట్ మొదటికే మోసాన్ని తెచ్చి పెట్టిందని గ్రహించారు. ఎలా అంటే.., మున్సిపాలిటీ వారు భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చేప్పుడు ఇదే డ్రెయిన్ నుంచి 3 మీటర్ల స్థలాన్ని అధికారికంగా వదిలేస్తున్నారు. ఎవరైనా సరే ఇదే నిబంధన పాటించాల్సి ఉంది. కాగా ఇప్పుడు నీటిపారుదల ఎఇఇ ఇదే డ్రెయిన్ నుంచి 2 మీటర్ల "బఫర్‌జోన్" అంటూ ఎప్పుడైతే తన ధృవీకరణలో స్పష్టం చేశారో., ఈ 2 మీటర్లు ప్లస్ మున్సిపాలిటీ విధించే 3 మీటర్ల నిబంధన రెండూ కలిపి డ్రెయిన్ నుంచి ఏకంగా 5 మీటర్ల దూరాన్ని వదిలి నిర్మాణాలు చేయాల్సిన దుస్థితి ఎదురైంది. దీంతో ఆ బాధితులకు ఏడుపొకటే తక్కువ. 5 మీటర్లంటే 16 అడుగుల పైమాటే. ఇక వీళ్ళకు ఈ స్థలంలో మిగిలేదేమీ ఉండదు. దీనిపై ప్రభాతవార్త ఎఇఇ శ్రీనివాస్ ని అడిగితే., ఈయనేమంటారంటే., "లేదండీ నేను రాసిన 2 మీటర్లతో కలిపే మున్సిపాలిటీ ఆమోదించే 3 మీటర్లు అవుతుంది". ఇదీ ఈయన వాదన. కానీ మున్సిపాలిటీ వాదనేమంటే ఎప్పుడైతే ఇరిగేషన్ వారు బఫర్‌జోన్ని 2 మీటర్లుగా నిర్ధారించారో., అక్కడి నుంచి తమ 3 మీటర్ల సెట్‌బ్యాక్ మొదలవుతుం దంటున్నారు. దీనిపై సదరు బాధితులు ప్రభాతవార్త వద్ద తమ గోడు చెప్పుకున్నారు. తమకు ఇదేం ఖర్మ అంటూ వాపోతున్నారు. రికార్డు పరంగా ఇరుక్కున్న కారణంగా మున్సిపాలిటీ కూడా ఏమీ సాయం చేసే పరిస్థితి కనిపించడంలేదు. "బఫర్‌జోన్" అంటూ సర్టిఫై చేశాక తామేం చేయలేమని చేతులెత్తేస్తున్నారు. 5 మీటర్ల దూరాన్ని వదిలి కట్టే పరిస్థితి బాధితులకు లేదు. ఇందాక చెప్పినట్లు ఇక అందులో వారికి ఏమీ మిగలదు.

### ఇప్పుడేం చేయాలి మరి

ఇక్కడ ప్రధానంగా రెండు పరిష్కారమార్గాలు వీళ్ళముందున్నాయి. 1). సైలెంట్‌గా ఇరిగేషన్ ఎఇఇ తన పాత ధృవీకరణని వెనక్కి తీసుకుని మున్సిపాలిటీ వారు ఆవెరాదినవ్త్నన్నట్లుగానే డ్రెయిన్నుంచి కేవలం మొత్తంగా కలిపి "మూడు మీటర్లే" అని మళ్ళీ స్పెషల్‌గా సర్టిఫై చేయాలి. ఒకవేళ ఇలా చేస్తే., ఆయనకు అసలు ఏవిధమైన టెక్నికల్ నాలేడ్జ లేదని ఆయనంతట ఆయనే చెప్పుకున్నట్లు అవుతుంది. ఫర్వాలేదు అనుకుంటే అనుకున్నారని "తిరగరాత" కు ఒప్పుకుంటే సమస్యే ఉండదు. 2). ఇరిగేషన్ వారితో మనకు పనేముంది.. డ్రెయిన్నుంచి కేవలం 3 మీటర్ల దూరంలో కట్టేసుకోండని మున్సిపాలిటీ వారు పెద్దమనసు చేసుకోవడం. ఈ రెంటిలో ఏదో ఒకటి జరిగితేనే తప్ప., ఈ జాతీయ రహదారిమీద కమర్షియల్ కాంపెక్స్‌ల నిర్మాణానికి కనుచూపుమేరలో వీలుకాదు.

### ఇప్పటికే నిర్మించిన వాటి సంగతేంటి

ఈ సైట్లో భవన నిర్మాణాలు జోరందుకున్నాయి. కాగా ఇంతకుముందు కేవలం డ్రెయిన్ నుంచి 3 మీటర్ల సెట్‌బ్యాక్ మాత్రమే వదలి నిర్మాణాలు సాగాయి. తాజా కల్లోలం వాటిమీద కూడా ప్రభావం చూపుతుందా అనే అనుమానాలు మొదలయ్యాయి. ఎందుకంటే ఒకే లైన్లో జరుగుతున్న నిర్మాణాలు ఒకటి ఒకటా మరోటి మరోలా ఉండవు కదా. ఇప్పుడు దాదాపు 17 అడగులు వదలిపెట్టి కట్టాల్సి వచ్చినప్పుడు., ఇంతకుముందు కట్టినవారు మరి కేవలం 9 అడుగుల పైచిలుకు మాత్రమే వదిలారు కదా. రూల్ ఎవరికైనా ఒకటే. మున్సిపాలిటీ వారు వీటి విషయంలో ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

### వరంగల్ నుంచి ఫైళ్ళు వెనక్కి వచ్చాయా

ఈ సమస్య ఇలా ఉంటే వరంగల్ టౌన్‌ప్లానింగ్ ఆర్‌డిడి కి వెళ్ళిన భవన నిర్మాణ అప్రూవల్ ఫైళ్ళు కొన్ని వెనక్కి తిప్పి పంపబడినట్లు తాజా సమాచారం. అశ్వారావుపేట ఇరిగేషన్ ఎఇఇ "స్టామ్ బఫర్‌జోన్" సర్టిఫికెట్ దావాలనంలా అందరికీ అవస్థల చిచ్చు అంటించినట్లు తెలిసింది. ఈ 1172 సర్వే నెంబర్లో సైట్లు జాతీయ రహదారికి ఆనుకుని ఉన్నందున., రహదారి అంచునుంచి లోపలికి "10మీటర్ల గరిష్ఠ సెట్‌బ్యాక్" (రోడ్ వెడల్పు కొలత ప్రాతిపదికన)వదలి భవన నిర్మాణాలు చేసుకోవాలని., 2మీటర్ల స్టామ్ బఫర్‌జోన్ దీనికి అదనమని వరంగల్ టౌన్‌ప్లానింగ్ ఉన్నతాధికారులనుంచి చలిపిడుగు రాలిపడినట్లు తెలిసింది. గూగుల్లోకి వెళ్ళి తరచి చూసినప్పుడు ఖచ్చితమైన క్లారిఫికేషన్లు దొరికాయి. ఇరిగేషన్ ఎఇఇ శ్రీనివాసరావు తన సర్టిఫికెట్లో ఉదహరించినట్లుగా అదే జిఓ ఎంఎస్ నెంబర్: 168(మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ తేది: 07.04.2012) కి తెలంగాణా ప్రభుత్వం సవరణలు చేసింది. దీన్లో చాలా స్పష్టంగా చెప్పిందేమంటే., జాతీయ రహదారుల పక్కన భవన నిర్మాణాల అనుమతులప్పుడు విధిగా రోడ్ అంచునుంచి కనిష్ఠంగా 6 మీటర్లనుంచి గరిష్ఠంగా 30 మీటర్ల దాకా వదలక తప్పదని నిబంధన విధించారు. అందువల్ల ఈ జాతీయ రహదారిమీద నిర్మాణాలకు అశ్వారావుపేట మున్సిపాలిటీ భవిష్యత్ అనుమతులకు ఇవే నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. పైగా వరంగల్ టౌన్‌ప్లానింగ్ కూడా ఫైళ్ళను ఈ కారణంతోనే తిప్పిపంపినట్లు తెలుస్తుండటం గమనార్హం. వీటిపై రేపటినుంచీ ప్రబాతవార్త ప్రత్యేక కథనాలను అందిస్తుంది.

### లంచాలకు తెగబడ్డ ఆ అధికారి ఎవరు

ఎల్ఆర్ఎస్ సంతకానికి రెండు ఫైళ్ళకూ కలిపి రూ.5వేల లంచాన్ని బహిరంగంగా డిమాండ్ చేసిన ఓ అధికారిమీద బాధితులు ఫిర్యాదు చేశారు. తొలుత రూ.10వేలు అడిగితే కుదరదంటే చివరికి రూ.5వేలతో సరిపెట్టుకున్నాడని, దీనిపై తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని, పేరు కూడా బయటపెడతామని ప్రభాతవార్తకు చెప్పారు.






















## మార్క్సిజంలెనినిజంమావో ఆలోచనా విధానమే దేశ విముక్తి సిద్ధాంతం

### సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ

### ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ

కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ జయంతిని పురస్కరించుకొని సిపిఐ (ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవాన్ని కామేప ల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో బుధ వారం నిర్వహించారు.ఈ సందర్భంగా సి పిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివి జన్ కార్యదర్శి కోలా లక్ష్మీ ్మనారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.భూ మి,



భుక్తి, ఈదేశ విముక్తి కోసం 1969 లో రివిజనిస్టు నయా రివిజనిస్టులతో తెగ దింపులు చేసుకొని సిపిఐ(ఎంఎల్) ఆవి ర్భవించిందన్నారు.ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించామన్నారు.లక్ష లాది ఎకరాల భూములను పేద ప్రజల కు, గిరిజనులకు పంచిపెట్టామన్నారు. అనేక గ్రామాలు నిర్మించామన్నారు.ప్రజ లకు నిత్యం ఎదురయ్యే సమస్యల పరి ష్కారం కోసం ఉద్యమాలు నిర్మించామన్నా రు.ప్రస్తుతం భారతదేశంలో మతోన్మాద ఫాసిస్టు భావజాలంతో బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తున్నారన్నా రు.రాజ్యాంగాన్ని మార్చివేసి మనువాద సి ద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చే ప్రయ త్నం చేస్తున్నారన్నారు.మాట్లాడే వాళ్ళపై నిర్బంధం ప్రయోగించి అణచివేస్తున్నార న్నారు.దళితులు, ఆదివాసీలు, గిరిజను లు, మైనారిటీల పైన రోజురోజుకు దాడులు కొనసాగిస్తున్నారని దేశ సంపదను కార్పొ రేట్ కంపెనీలకు, ధనిక వర్గాలకు, ప్రైవేటు శక్తులకు దోచిపెట్టే నిర్ణయాలు చేస్తున్నార న్నారు.దేశాన్ని తాకట్టు పెట్టి దేశ సంప దను లూటీ చేస్తున్నారన్నారు.మరోపక్క సామ్రాజ్యవాదం బుసలు కొడుతూ ప్రపం చ యుద్ధాలను ప్రేరేపిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కోలా అప్పారావు, ఆంగోతు లాలు,సిరిపురపు సూర్యం, వార్డు నెంబరు కోలా దర్గయ్య, షే క్ ఖాసిం, కోలా వెంకటయ్య, కోలా జగదీ ష్, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## 24న జరిగే మహాధర్నాన్నిజయప్రదం చేయండి...కట్టా

వైరా, ఏప్రిల్ 22 ,ప్రభాత వార్త:.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరును దుయ్యబడుతూ ఈ..నెల 24న ఖమ్మం కలెక్టరేట్ ముందు నిర్వహించబోయే రైతుల మహా ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం స్థానిక తీళిళీ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయకపోవడమే కాకుండా ఆరుగాలం కట్టించి పంట పండించిన రైతులకు ,మొక్కజొన్న 26 క్వింటాలు నిబంధన ఎత్తివేసి పండించిన ప్రతి గింజలు కొనుగోలు చేయాలని కౌలు రైతులకు వీగిశి విధానాన్ని త్వరగా అమలు చేయాలని వైరా రిజర్వాయర్ పరిధిలో 25వేల ఎకరాలలో వరి ధాన్యం పండిందని దాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని మొక్కజొన్న రైతులకు గన్నిసంచుల సరఫరా చేయాలని తీళిళీ పార్టీ తరఫున జరగబోయే మహాధర్నాలో వైరా రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో మండల ,పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, అప్పం సురేష్ ,మాదినేని దుర్గాప్రసాద్ ,తిరుపతి శ్రీను, డాక్టర్ భూమాత కృష్ణమూర్తి, కామినేని శ్రీనివాసరావు మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రవి, ఏదునూరు శ్రీను, వజినేపల్లి చక్రవర్తి,పాసంగలపాటి శివ, సింగవరపు నరేష్ ,వేముల శివకృష్ణ ,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



## కాళోజీ మార్గంలో పౌర సమాజం నడవాలి ..

### రిటైర్డ్ ఉద్యోగులు తమ బెనిఫిట్స్ కోసం సంఘటితం కావాలి..

### ఆదర్శ ఉపాధ్యాయుడు అనంతోజు పదవీ విరమణ సభలో జూలూరు

కొణిజర్ల ఏప్రిల్ 22ప్రభాత వార్త :

తరగతి గదుల్లో పౌరవిద్యను కుటుంబ విద్యను బోధించాలని ప్రస్తుతం మార్కెట్ విద్య కొనసాగుతుందని ప్రముఖ కవి తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ తెలిపారు. సామాజిక మార్పులు జరుగుతున్న ప్రతి మలుపులో కాళోజి తన జీవితం కవిత్వం ద్వారా పౌరవిద్యను అందించారని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలకు



కాళోజి పౌరవిద్యను కానుకగా అందించారని విశ్లేషించి చెప్పారు. పాఠశాల బాధ్యతాయుతమైన పౌరులను మరియు ప్రజాస్వామిక స్థలాలను ఇవ్వగలిగిన పౌరులను తయారు చేయాలని కోరారు. బుధవారం తనికెళ్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో అనంతోజు పుల్లయ్య చారి పదవీ విరమణ సభకు జూలూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులు ఎండమావుల వెంట పోయి చివరకు ఎడారి పాలైనట్లు పరిస్థితులు తయారయ్యాయని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు మబ్బుల్లో నీళ్లు చూసి ముంతలో నీళ్లు పారబోసుకున్నట్లు మోసపోయారని ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాల ఆవేదనను వ్యక్తం చేశారు. జిపిఎఫ్, గ్రాట్యూటీ కింద రావలసిన డబ్బు, జి ఎల్ టి, ప్రభుత్వ ఉద్యోగులు తమ సర్వీసులో దాచుకున్న పదవీ విరమణ తర్వాత డబ్బు రాక అంతర్గత మానసిక శోభకు గురవుతున్నారని తెలిపారు. 2024 నుంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉద్యోగులకు రావటం లేదని తెలిపారు. ఖమ్మం జిల్లాలో పదవీ విరమణ బెనిఫిట్స్ అందక ఒత్తిళ్ళ గురై అయిదుగురు మరణించారని ఉద్యోగ వర్గాలే చెబుతున్నారని గుర్తు చేశారు. కాళోజి మార్గంలో పౌర సమాజం నడిచి ముందుకు కదలక తప్పని పరిస్థితి ఏర్పడిందని స్పష్టం చేశారు. ప్రశ్నించటం నేర్పే తరగతి గది నుంచే ప్రశ్నలు ఉసిల్ల పుట్టల్లా లేవక తప్పదని చెప్పారు.. తరగతిగది దేశభక్తులను సంపదల సృష్టికర్తలను తయారు చేసే శిక్షణాలయం అని చెప్పారు తరగతి గది అంటే పిల్లలకు ర్యాంకులను 10 శాతం మార్కులను మాత్రమే సంపాదించిపెట్టే కార్ఖానా కాకూడదన్నారు. దేశానికి ప్రపంచానికి శక్తివంతమైన మానవ వనరులను అందించే జ్ఞాన కేంద్రంగా తరగతిగది నిలుస్తుందని జూలూరు గౌరీ శంకర్ చెప్పారు.ఈ సభకు కొనిజర్ల ఎంఈఓ అబ్రహం అధ్యక్షత వహించగా టీఎన్జీవో నేత కూరపాటి రంగరాజు, ఉపాధ్యాయ సంఘాల నేత ములక సురేష్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, పి ఆర్ టి యు మాజీ జిల్లా అధ్యక్షులు ఎన్ కృష్ణమోహన్, ఎస్ టి యు జిల్లా కార్యదర్శి కరామత్ అలీ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు వై వెంకటేశ్వర్లు, టి ఎన్ యు ఎస్ జిల్లా అధ్యక్షులు జివి సూర్యం రిటైర్డ్ ఎంఈఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు చదువులగురువుకు.. అభివందనాలు...ఎందరో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుకునేలా తీర్చి దిద్ది.. ఆదర్శ ఉపాధ్యాయునిగా, చదువుల గురువుగా.. ఆనంతోజు పుల్లయ్య చారి..పేరు తెచ్చుకొని సంగర్వంగా .. పదవి విరమణ చేసుకోవడం అభివందనీయమని పలువురు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ప్రజలు ఆయన సేవలను కొనియాడారు..

## గరిడేపల్లి లో భూ సేకరణ కొరకు గ్రామసభ

కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో ఆర్ వో ఆర్ (రైలు ఓవర్ రైల్ ) భూ సేకర ణ విషయమై బుధవారం గ్రామసభను నిర్వహించారు.ఖమ్మం ఐపిటి రైల్వే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.రాజేశ్వరి, కామేపల్లి తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ లు గ్రామ సభను స్థానిక సర్పంచ్ ధరావత్ కంశెలి అధ్యక్షతన నిర్వహించారు.రైతులకు భూ సేకరణ వివరములను ఈ సందర్భంగా తెలియజేశారు. కాగా గ్రామ సభలో రైతులు సమిష్టిగా రైల్వే ఆర్ ఓ ఆర్ కు వ్యతిరేకంగా తీర్మానం చేసి వారికి తీర్మాన పత్రాన్ని అందజేయడం జరిగింది.గ్రామ పొలాల నుంచి వెళ్తున్న రైల్వే లైన్ ను తక్షణమే నిలిపివేయాలని కోరారు.లేని యెడల ఆందోళనలు చేస్తామన్నారు.అవసరమైతే న్యాయపోరాటం చేసేందుకు కూడా తాము వెనకడుగు వేయమని రైతులు, గ్రామ పెద్దలు బానోత్ మత్రు నాయక్, బోడ రాజేష్, గుగులోత్ గోపి, జరపల సుధాకర్,ధరావత్ వీరన్న నాయక్,బానోత్ సన్న తదితరులు పాల్గొన్నారు.



## రైతులు పామాయిల్ సాగు చేసుకొని అధిక లాభాలు పొందవచ్చు

### .వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్.

ఏన్కూరు, ఏప్రిల్ 22, ప్రభాత వార్త :

రైతులు పామాయిల్ సాగుచేసుకొని అధిక లాభాలు పొందవచ్చని వైరా ని యోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన ఏన్కూరు గ్రామ సమీపాన మాజీ ఎంపీటీసీ మేడా ధర్మా రావు సాగు చేసిన పామాయిల్ తోటను రాందాస్ నాయక్ స్వయంగా పరిశీ లించారు.ఈ సందర్భంగా మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నా



రు.రైతులు పామాయిల్లో ఇతర అంతర పంటలు వేసుకోని లాభాలు చేకూ ర్చు కోవాలని ఆయన కోరారు.ఆయిల్ ఫామ్ ఒక్కసారి సాగు చేస్తే 25 ఏళ్ల వరకు దిగుబడి వస్తుందని ఆయన అన్నారు.ఇది రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. చీడపీడల బెడద ఉండదని.. తుఫానుకు తట్టుకొని మంచి ఆదాయాన్ని పొందవచ్చు అని ఆయన అన్నా రు. ఎకరానికి నికరముగా ప్రతి సంవత్సరం 10 టన్నుల పామాయిల్ దిగు బ డి పొందవచ్చు ఆయన అన్నారు.ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం పెద్ద ఎ త్తున రాయితీ కల్పిస్తుందని ఆయన తెలిపారు.వరి..పత్తి..పంటలతో పోలిస్తే పెట్టుబడి కూడా తక్కువగా ఉంటుందని..అలాగే తక్కువ శ్రమతో..అధిక లా భాలు సాధించే అవకాశం ఉందని ఆయన అన్నారు.రైతులు సంప్రదాయ పంట నుంచి..ఆయిల్ ఫామ్ సాగు వైపు మల్లాలని ఆయన పిలుపునిచ్చా రు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగే శ్వరరావు ప్రోత్సాహంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతులు పామాయిల్ సాగు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్రర్, జిల్లా కమిటీ కార్యదర్శి సామేలు,రేపల్లెవాడ సర్పంచ్ అజ్మీర సురేష్,కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,మాలోతు నరసింహారా వు,గొల్ల చిన్నస్వామి,వీరు నాయక్,మాదినేని అశోక్,నిమ్మల నరేందర్,పంత గాని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే (పక్షం) సందర్భంగా సైకిల్ ర్యాలీ

వైరా, ఏప్రిల్ 22,ప్రభత వార్త:

అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే పక్షాన్ని పురస్కరించుకుని, 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు, యువత పాల్గొని సైకిల్ ర్యాలీని నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, కాలుష్య నియంత్రణలో భాగంగా సైక్లింగ్ వంటి పర్యావరణ హిత మార్గాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు భూమిని కాపాడుకుందాం ప్లాస్టిక్ వినియో గాన్ని తగ్గిద్దాం పచ్చదనం పెంచుదాం వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డా.పి. భువేష్ రావు మాట్లాడుతూ, అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే పక్షాన్ని జరుపుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. భూమిని సంరక్షి ంచడం మనందరి బాధ్యత అని, చిన్నచిన్న చర్యల ద్వారా కూడా పర్యావరణాన్ని కాపాడవచ్చని , ప్రకృతిని మనం కాపాడితే.. అదే మనల్ని కాపాడుతుంది అనే నినాదంతో తరువాతి తరాల కోసం పచ్చని, స్వచ్ఛమైన భూమిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు .ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కుర్రా సుమన్, ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూ, భువనప్రసాద్, ఎట నరసింహ రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వ నిధులు వినియోగించాలి

**డిపిఓ రాంబాబు**

కారేపల్లి ఏప్రిల్ 22 ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి విడుదల చేసే నిధులను ప్రభుత్వ నిబంధనలు కనుగుణంగా వాటిని వినియోగించాలని డిపిఓతేజావత్ రాంబాబు అన్నారు.సింగరేణి మండలం ఆప్పాయి గూడెం రైతు వేదికలో డిపిఓ అధ్యక్షతన సింగరేణి మండల 41 మంది సర్పంచులకు ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నిధులను వేసవికాలంలో ఆయా పంచాయతీలలో నెలకొన్న నీటి ఎద్దడి నివారణ కనుగుణంగా బోర్ల మరమ్మత్తులు పైప్ లైన్ లో వంటి వాటికి వ్యయం చేయాల్సి ఉంటుందన్నారు.తాగునీటి అవసరాల కోసం ప్రత్యేక డ్రైవ్ల నిర్వహిస్తారు. గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసి, పైప్లాన్ లీకేజీలను అరికట్టాలన్నారు.ప్రజలు నీటిని జాగ్రత్తగా వినియోగించుకునేలా అవగాహన కల్పించడం, వృథా నీటిని పునర్వినియో గించుకునేలా ప్రోత్స హించాలన్నారు.వర్షపు నీటిని ఒడిసి పట్టడం భూగర్భ జలాల పెంపుదలపై దృష్టి ఉంచేలా అవగాహన కల్పించాలన్నారు. మారుమూల ప్రాంతాల్లో వాటర్ షెడ్ల పునరుద్ధరణ చేపట్టి, నీటి కొరతను తీర్చడానికి చర్యలు తీసుకుంటారన్నారు. ఇరిగేషన్ ఈ ఈ పుష్పలత పలు సూచనలు చేశారు. వివిధ పంచాయతీలో ఉన్నటువంటి సమస్యలని సింగరేణి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు భూక్య రంజిత్ కుమార్ సర్పంచులు డిపిఓ దృష్టికి తీసుకొని వెళ్లారు వాటిని సమస్యలను సావధానంగా విని త్వరలోనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని డిపిఓ హామీ చారు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేసినటువంటి పనుల బిల్లులను పది రోజులలోనే క్లియర్ చేసే విధంగా పెండింగ్ బిల్లును క్లియర్ చేయవలసిందిగా డిపిఓ ఎంపీఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏమన్నాడు ఇరిగేషన్ ఏఈ నరేంద్ర గారు సింగరేణి మండల ఎంపీవో రవీంద్ర ప్రసాద్ ఇరిగేషన్ ఏఈ నరేంద్ర మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్ సర్పంచులు బానోతు రాందాస్ హీరాలాల్ వీర ప్రతాప్ టోనీ దండు ప్రవీణ్ మోతి వీరస్వామి బాలు నాయక్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపుదలే లక్ష్యం.

**ఏన్కూరు కమ్మవారి కళ్యాణ మండపంలో వార్షిక విద్య సమీక్షా సమావేశం.**

**తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి.**

**అన్ని దానాలలో కన్నా..విద్యా దానం గొప్పది.**

**వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్.**

ఏన్కూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషియాలని..నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని వైరా ని యోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.మండల కేంద్రమైన ఏన్కూరులోని కమ్మ వారి కళ్యాణ మండపంలో వార్షిక విద్య సమీ క్ష సమావేశం మండల విద్యాశాఖ అధికారి పాకనాటి నాగిరెడ్డి అధ్యక్షతన ని ర్వహించారు.ఈ సమీక్ష సమావేశ కార్యక్రమానికి వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముం దుగా విద్యార్థులు..ఉపాధ్యాయులు..మాలోతు రాందాస్ నాయక్ కు స్వాగ తం పలికారు.అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులచే ఈ.సి.ఆర్.అంశం పై అవగాహన..నాటక ప్రదర్శన.. డాన్సు లతో పలువురిని ఆకట్టుకుంది.అదే విధంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపుదలపై ..ప్రజలు. .తల్లిదండ్రులు..భాగస్వామ్యం కావాలని ఆ యన పిలుపుని చ్చారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్య మైన విద్య మౌలిక వస తులు కల్పిస్తున్నామని.. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆయన కోరారు.ఉపాధ్యాయులు కూడా చొరవ తీసుకొని..ప్రతి ఇంటిని సందర్శించి విద్యార్థుల నమోదును పెంచేలా కృషి చేయాలని ఆయ న సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సదుపాయాలు..నాణ్యమై న బోధన.. మౌలిక వసతులు..విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అ వుతాయని ఆయన పేర్కొన్నారు.బడి పిలుస్తోంది..కార్యక్రమం ద్వారాపాఠశా లలో నమోదు శాతం పెంచడం..డ్రాప్ అవుట్ లను తగ్గించడం లక్ష్యమని ఆ యన తెలిపారు.పి.టి.ఎం సమావేశాలను క్రమబద్ధంగా నెల నెల నిర్వహించి తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికా రులకు ఆయన సూచించారు.ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బల పడుతుందని..ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువులో విద్యా ర్థులు మరింత మెరుగుగా రాణించగలరని ఆయన అభిప్రాయపడ్డారు.అన్ని శాఖల కంటే విద్యా శాఖకు ఉన్న గౌరవం..ఈ వ్యవస్థలో ఏ శాఖకు ఉండదు.. లేదని ఆయన అన్నారు.రాష్ట్రంలో పేద..మధ్యతరగతి విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించాలని రాష్ట్ర ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు.మన అందరి భవిష్యత్తు అంతా విద్య పై న ఉందని ఆయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బోధన చేసే ఉపా ధ్యాయులు..నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన చేస్తే..విద్యార్థిని..విద్యార్థు లు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఆయన అన్నారు.అన్ని దానాలలో క న్నా విద్య దానం గొప్పదని..ఉపాధ్యాయులు..ప్రభుత్వ పాఠశాలలు విద్య అ భ్యసించే విద్యార్థులను తమ కన్న బిడ్డల్లా చూసుకోవాలని ఆయన అన్నా రు.తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయ న తెలిపారు.విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన ట్లు ఆయన అన్నారు.వైరా నియోజకవర్గంలో ఉన్న 42 పాఠశాలలకు సుమా రు 2.కోట్ల..73లక్షల రూపాయలు నిధులు ఇచ్చి పాఠశాలల అభివృద్ధి కోసం కృ షి చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఇందిరమ్మ రాజ్యములోఏన్కూ రులో ప్రత్యేకంగా ఒకటవ తరగతి నుండి..ఇంటర్మీడియట్ వరకు ఏన్కూరు మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్..పోస్ట్ మెట్రిక్ హాస్టల్..ఐటిఐ ని మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ నియోజకవర్గానికి..మీ మండలా నికి ఏమి కావాలి అన్నా..నేను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన అ న్నారు.నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో కార్పొరేట్ స్థాయికి దీటు గా ఒక ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల..తెలంగాణ పబ్లిక్ ఏర్పాటు విద్య భ్యాప్తి బోధపడుతుందని ఆయన తెలిపారు.ఈకార్య క్రమంలో ఏఎం ఓ పి. ప్రభాకర్ రెడ్డి,మండల తహసిల్దార్ శేషగిరిరావు,ఎంపీడీవో ఇన్చార్జి తుమ్మ లపల్లి కృష్ణ,ఎంపీఓ జీవీఎస్ నారాయణ,మండల రెవిన్యూ ఆర్ ఐ.శ్రీనివాస రావు,ఎస్ఐ నార బోయిన సంధ్య,వైద్యాధికారి బాలకృ ష్ణ,ఏఎంసీ చైర్మన్ గు గులోతు లచ్చిరాం నాయక్, కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వాస వి దేవి,రహీంబి,వేము రా జు,మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,జిల్లా కాంగ్రె స్ పార్టీ నాయకులు వేముల కృష్ణ ప్రసాద్,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు తంబ ళ్ల సామేలు,కొప్పుల ప్రభావతి రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నా గేశ్వరరావు,మేడా ధర్మా రావు,తాళ్లూరి నవీన్, ముక్తి




వెంకట శ్వేర్లు,పూర్ణ కం టి మైసవరావు,నల్లమల శివకుమార్,సీతారాములు,వీరు నాయక్,వివిధ గ్రా మాల సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శు లు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలు లేక రైతుల అవస్థలు

**కల్లాలో రైతు పడికాపులు**

**హమాలీ ఖర్చులు ప్రభుత్వమే భరించాలి సీపీఐ(ఎం)**

కారేపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేక రైతులు అవస్థలు పడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు అన్నారు. బుధవారం కారేపల్లి మండలం మాదారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సీపీఐ(ఎం), రైతు సంఘం నాయకులు సందర్శించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు హమాలీలకు చెల్లిస్తున్న రేట్లు, కాంటాలు, లారీల కొరతపై ఆరా తీశారు. ఈసందర్భంగా రైతు సంఘం నాయకుల మాట్లాడుతూ కారేపల్లి మండలంలో 10 వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసినా ప్రభుత్వం కేవలం మారుమూల ఉన్న మాధారం ఒక కొనుగోలు కేంద్రాన్ని మాత్రమే ఏర్పాటు చేసిందన్నారు. రేలకాయలపల్లి, చీమలపాడు, తొడితలగూడెం, పోలంపల్లి, కమలాపురం రైతులు మాధారం కేంద్రాన్ని వచ్చి మొక్కజొన్న అమ్మకాలు సాగించటం అవస్థలతో కూడుకున్నదన్నారు. దీంతో ప్రయివేటు



వ్యాపారస్తులకు అరకొర ధరకు అమ్ముకుంటూ ఆర్ధికంగా తీవ్రనష్టపోతున్నారన్నారు. మొక్కజొన్న దిగుబడి 50 క్వింటాళ్లు ఉండగా కేవలం 26 క్వింటాళ్లు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. గిరిజనేత ప్రాంతాలలో యథేచ్చగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే గిరిజన ప్రాంతమైన కారేపల్లి మండలంలో కేవలం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయటం వివక్షతకు నిదర్శనమన్నారు. మారుమూల గ్రామాల నుండి మాదారం కేంద్రాన్ని మొక్కజొన్న తీసుకరావటం ఖర్చుతో కూడుకున్నదన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో హమాలీ ఖర్చు రైతులే భరించాల్సి వస్తుందన్నారు. హమాలీ ఖర్చు ప్రభుత్వమే భరించాలన్నారు. లారీ మాముళ్ల పేరుతోబస్తాకు రూ.5 ఇవ్వాలని లారీ డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారన్నారు. లారీ దిగుమతికి వారం రోజులు పడుతుందని వెయిటింగ్ ఖర్చుల కోసం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. గోదాంల వద్ద కూడా వసూళ్ల పర్వం సాగుతుందని ఇది అంతా రైతులే భరించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఖర్చులు అన్ని చూచుకుంటే ప్రయివేటే నయమంటూ రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. రైతుకు ఎలాంటి ఖర్చులు లేకుండా మొక్కజొన్న ధాన్యంను ప్రభుత్వం తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యలపై రైతు సంఘం ఆధ్వర్యంలో జరిపే పోరాటాలకు మద్దతు ఇవ్వాలని రైతులను కోరారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మొక్కజొన్న రైతుల ఇబ్బంది, అదనపు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రాధాన్యత గురించి కొనుగోలు కేంద్ర వద్ద నుండి రైతుల సమక్షంలో సీపీఐ(ఎం) నాయకులు ఫోన్ ద్వారా వివరించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అదనపు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం నడుస్తున్న కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బంది జరగకుండా చూడాలని సీఈవో బొల్లు హనుమంతరావు కు సూచించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావ, నాయకులకు తుమోజు రామ్మూర్తి, పాపినేని నాగేశ్వరరావు, పొట్లకాయల రమేష్, జడల నాగేశ్వరరావు, రజిని, కిలారి అప్పారావు, బానోత్ సీతారాములు, ధర్మసోత్ అశోర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పాయిగూడెంలో చలివేంద్రం ఏర్పాటు

కారేపల్లి,ఏప్రిల్ 22 ప్రభాతవార్త

సింగరేణి మండలంఅప్పాయి గూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు.వేసవి నేపథ్యంలో బాటసారుల, ప్రయాణికులు,ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ దండు ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా డీఎల్పిఓ రాంబాబు మాట్లాడుతూ...మండుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు వేసవి తాపానికి గురికాకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ రావు,కార్యదర్శి కృష్ణవేణి ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్,మండల సర్పంచులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త లింగాల లోనే ఏడి, ఈఆర్వో ఆఫీస్ లను కొనసాగించాలి

**కోటి రూపాయల విలువైన స్థలాన్నిగ్రామస్తులు**

**వితరణగా అందించారు..**

**దశాబ్దాల తరబడి సేవలందించిన కార్యాలయాలను**

**ఇక్కడ నుండి తరలించడం భావ్యం కాదు..**

**.కార్యాలయాలను అమానుషంగా తరలించడంతో**

**అష్ట కష్టాలు పడుతున్నాం....**

**విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో ఆవేదన వ్యక్తం చేసిన**

**వినియోగదారులు, రైతులు, కొత్త లింగాల గ్రామస్తులు**

*కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల విద్యుత్ సబ్ స్టేషన్ లోనే యధావిధిగా ఏడి, ఈఆర్వో ఆఫీసులను ప్రభుత్వం, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు కొనసా గించాలని విద్యుత్ వినియోగదారులు, రైతులు, కొత్త లింగాల గ్రామస్తులు బుధ వారం కోరారు.కొత్త లింగాల విద్యుత్ సబ్ స్టేషన్ లో నిర్వహించిన రఘునాథపాలెం సబ్ డివిజన్ పరిధిలోని కొత్త లింగాల, రఘునాథ్ పాలెం, మంచుకొండ, బల్లేపల్లి సెక్షన్స్ స్థాయి విద్యుత్ వినియోగదా రుల సమస్యల పరిష్కార వేదికలో రైతులు ఎడ్లపల్లి శేషగిరిరావు, తుమ్మలపల్లి రామయ్య, ఉండేటి రాములు, పింజర మడుగు సర్పంచ్ గుగులోత్ భాష, ఉప సర్పంచ్ వింజం నాగభూషణం, కొమ్మినే పల్లి సర్పంచ్ ధరావత్ అనురాధ, ఊ ట్యూరు సర్పంచ్ ఈసం హనుమంతరావు, స్థానికులు ఆయా కార్యాలయాలకు అవసరమైన కోటి రూపాయలు విలువ చేసే స్థలాన్ని వితరణగా అందించడం జరిగిందని తెలిపారు.అట్టి ఆఫీసులను అర్ధాంతరంగా అమానుషంగా ఇతర ప్రాంతానికి తరలించడంతో తాము నానా అవస్థలు పడుతున్నామని సి జి ఆర్ ఎఫ్ 1 చైర్ పర్సన్ ఎన్ వి వేణుగోపాల చారి, టెక్నికల్ నెంబర్ కే.రమేష్, ఫైనాన్స్ మెంబ ర్ ఎన్.దేవేందర్,ఇండిపెండెంట్ మెంబ ర్ ఎం.రామారావు కు లి ఖితపూర్వకంగా విన్నవించారు.ఎందుకు ఆ కార్యాలయాల ను ఇక్కడ నుండి తరలించారో తెలియ జేయాలని కోరారు.తక్షణమే అట్టి కార్యాల యాలను ఇక్కడే యధావిధిగా కొనసా గించి తమ కష్టాలను తొలగించాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఆందోళన లు నిర్వహిస్తామని హెచ్చరించారు.గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్లకు ఏబీ స్విచ్ లు ఏర్పాటు చేయాలని, లూజ్ వైర్లను సరిచేయాలని, మిడిల్ పోల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అవసరమైన గ్రామాల్లో విద్యుత్ స్తంభా లతో పాటు విద్యుత్ వైర్లను కూడా గ్రామ ప్రజలందరికీ విద్యుత్ సరఫరా అయ్యేలా పొడిగించాలని కోరారు.వినియోగదారులు పలు సమస్యలను పరిష్కరించాలని విన్న వించుకోగా ఆయా సమస్యల పరిష్కారాని కి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుం దని హాజరైన అధికారులు స్పష్టం చేశారు.విద్యుత్ సబ్ స్టేషన్ లో సరిపడా సిబ్బందిని నియమించాలని, గ్రామాల్లో ప్రమాద భరితంగా ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లను తొలగించి జనావాసాలకు దూరంగా ఏ ర్పాటు చేయాలని విన్నవించారు.ఈ కా ర్యక్రమంలో ఎస్ ఏ ఓ జి.శ్రీధర్, ఖమ్మం టౌన్ డిఈ ఎన్.రామారావు, రఘునాథ పాలెం ఏడిఈ ఎం.సంజీవ్, కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు, మంచుకొండ ఏఈ పి.సతీష్, రఘునాథపాలెం ఏ ఈ జె.శంకర్, బల్లేపల్లి ఏఈ, ఏ ఏ ఓ, జే ఏ ఓ, సబ్ ఇంజనీర్లు, ఓఅండ్ఎమ్ సిబ్బం ది, రాజకీయ నాయకులు, స్థానిక ట్రాన్స్ కో సిబ్బంది నరసింహారావు, ముడిక శ్రీనివాస్, నాగేశ్వరరావు, నాగరాజు, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రామనర్సయ్య నగర్ ప్రభుత్వ పాఠశాలకి బెస్ట్ స్కూల్ అవార్డు..

*కొణిజర్ల ఏప్రిల్ 22ప్రభాత వార్త :*

ప్రభుత్వం బడుల్లో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత విద్యతో పాటు చదవడం, రాయడంలో మంచి ప్రతిభ కనబరిచేలా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చి దిద్దాలనే ఉన్నత సంకల్పంతో ప్రభుత్వ బడుల్లో "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" ప్రోగ్రాంకు శ్రీకారం చుట్టి, పటిష్టంగా అమలు చేయడం జరిగింది . అట్టి ప్రక్రియలో భాగంగా..జిల్లా,మండల స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థుల బాషా, పఠాన,అభ్యసన నైపుణ్యాలను తెలుసుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు మంగళవారం నాడు బహుమతులు అందించడం జరిగింది. అందులో భాగంగా కొణిజర్ల మండల పరిధిలో గల రామనర్సయ్య నగర్ యూపిఎస్ ప్రభుత్వ పాఠశాల బెస్ట్ స్కూల్స్ అవార్డుకు ఎంపిక కావడంతో.. ఆ పాఠశాల ఉపాధ్యాయులను స్థానిక జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అభినందనలు తెలిపి.. మొమెంటో అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిబావాంతులనుగా తీర్చి దిద్దడంలో మా వంతు కృషి చేసి.. మండల స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికవడం సంతోషంగా ఉందని.. మరెక్కువ బాధ్యతతో ముందుకు సాగుతామని తెలిపారు.




# సిమెంట్ రోడ్ల నిర్మాణంలో బర్లగూడెం పంచాయతీని ఆదర్శంగా నిలుపుతాం సర్పంచ్ మాలోత్ కిషన్

*కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం బర్లగూడెం పంచా యతీని సిమెంట్ రోడ్ల నిర్మాణంలో ఆద ర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ మాలోత్ కిషన్ తెలిపారు.నూత నంగా నిర్మించిన సిమెంట్ రోడ్లకు ఇరు వైపులా బుధవారం గ్రావెల్ పోయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి, ప్రజలకు మెరు గైన మౌలిక సదుపాయాలు కల్పించేందు కు శక్తివంచం లేకుండా కృషి చేస్తున్నట్లు వివరించారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.



# జనభా గణన భవిష్యత్తుకు పునాది...

*కేసముద్రం ఏప్రిల్ 22 ప్రభాతవార్త.........*

మండలంలోని శ్రీబీబీ కేసముద్రం (స్టేషన్) పాఠశాలలో నిర్వహిస్తున్న రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా చార్జ్ ఆఫీసర్ స్థానిక తహసిల్దార్ జి.వివేక్ మాట్లాడుతూ జనాభా గణన భారతదేశ భవిష్యత్తుకు పునాది వంటిదని నూతన పథకాలు పరిపాలన విధానాలు నూతన ఆవిష్కరణలు అన్నీ కూడా జనాభా లెక్కల ఆధారంగానే ఉంటాయి కాబట్టి ఎన్యుమరేటర్స్ ఖచ్చితమైన సమాచారం సేకరించాలన్నారు అడిషనల్ చార్జ్ ఆఫీసర్ స్థానిక ఎంపీడీవో కాంతి మాట్లాడుతూ ఈసారి డిజిటల్ పద్ధతిలో జనాభా గణన జరుగుతుంది అదేవిధంగా ప్రజలకు స్వీయ గణనకు అవకాశం ఇచ్చారు కాబట్టి వినియోగించుకోవాలన్నారు ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లు చక్కని శిక్షణ పొంది మొదటి దశలో ఇండ్ల గణన మరియు ఇండ్ల జాబితా చక్కగా పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ సౌజన్య ఫీల్డ్ ట్రైనర్లు యేదునూరి అశోక్, బోరిగం రాములు ఏఎస్ఓ వేణు సూపర్వైజర్లు ఎన్యుమరేటర్స్ పాల్గొన్నారు



# మిల్లర్లు తరుగు పేరట రైతులను ...ఇబ్బంది పెట్టొద్దు... ఎమ్మెల్యే.

*వీణ వంక ,ప్రభాతవార్త :*



రైస్ మిల్లర్లు వారిధాన్యాన్ని తరుగు పేరట ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని దించుకోవాల నీ స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండల కేంద్రంలో ఐ కె పి ఆధ్వర్యములో మహిళా సమైక్య ఏర్పాటు చేసిన వారిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రైతులు విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను .సద్వినియోగం కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రాజమల్లు, గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన,జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్ దిలీప్,ఇంచార్జి ఎంపిడిఓ శ్రీధర్,ఐకేపీ ఎ పి ఎం సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్,ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్, మార్కెట్ డైరెక్టర్ లు మాదాసు సునీల్,సతీష్,ఐకేపీ సిబ్బంది ఘనశ్యాం,ఆనంద్,తిరుపతి తో పాటు మహిళా సంగ నేతలు పాల్గొన్నారు......... పాదయాత్ర కు తరలిరావాలి.... ఎమ్మెల్యే.హుజురాబాద్ మండలములోని సిరసపల్లి లో నిర్మించ తలపెట్టిన డంప్ యార్డ్ రద్దుకు గురువారం తలపెట్టిన పాదయాత్రకు వీణవంక మండలము లో నీ అన్ని గ్రామాలనుండి వేలాదిగా తరలివచ్చి పాద యాత్రను విజయ వంతం చేయాలని కోరాడు.ఈ కార్యక్రమంలో సర్పంచులు మ్యాదగోని తిరుపతి,మండల కుమార్,మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి,మాజీ సర్పంచ్ కుమార్ తో పాటు వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు.

# ప్రమాదంలో మృతి చెందిన ఎల్ఐసి ఏజెంట్ కుటుంబానికి వెల్ఫేర్ అసోసియేషన్ పక్షాన 25వేల నగదు అందజేత..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన ఎల్ఐసి (జీవిత భీమా) ఏజెంటు కుసుమ శ్రీనివాస్ ప్రమాదవశాత్తు ఆదివారం ఆక్సిడెంట్లో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి బుధవారం ఎల్ఐసి ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హుజురాబాద్ బ్రాంచి సభ్యులు మృతుని కుటుంబానికి అసోసియేషన్ నుండి 25వేల నగదు భార్య, పిల్లలకు సంఘం అధ్యక్షులు పంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నర్సింహారెడ్డి చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పంజాల ప్రభాకర్ మాట్లాడుతూ ప్రమాదభీమా చేయించే ఏజెంటుకే ప్రమాదం జరిగి ఆ కుటుంబం ఈరోజు రోడ్డున పడిందని, ఎవరైన నిత్య జీవితంలో రోజువారి ఖర్చులు తగ్గించుకుని కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఎంతో కొంత జీవితభీమా పాలసీ కలిగి ఉండాలని ఈరోజు ఆ భీమా మృతున్ని కుటుంబాన్ని ఆదుకుంటుందని ఆయన అన్నారు. మా మధ్యలో ఇంతకాలంగా ఉన్న తోటి మిత్రుడు కుసుమ శ్రీనివాస్ వందలాది కుటుంబంలోని పెద్దలకు జీవితభీమా కల్పించి ఈరోజు ఆయన ప్రమాదంలో

మృతిచెందడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కొండ తిరుపతి, వడ్డె రమేష్, నాగవెల్లి శ్రీనివాస్, బుచ్చిరాములుతో పాటు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఏజెంట్లు పలువురు పాల్గొన్నారు.



## ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను అమలు చేయాలి: టిఎన్‌టియుసి వాసిరెడ్డి భాస్కరరావు

ఖమ్మం అర్బన్,ఏప్రిల్ 22(ప్రభాతవార్త):



ఆర్టీసీ కార్మికుల న్యాయమైన కోరికలు అమలు చేయాలని తెలుగు దేశం పార్టీ జిల్లా నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ...గత ప్రభుత్వం 2019లో ఆర్టీసీ కార్మికులు సమ్మెలో దిగినప్పుడు ఆర్టీసీని ప్రభుత్వ పరం చేయడం ఈ భూ ప్రపంచం ఉన్నంతవరకు జరగదని, యూనియన్లు రద్దు చేసి, నిరక్ష ్యంగా కేసీఆర్, చేసిన వ్యాఖ్యలకు 53 రోజులుగా సమ్మె జరిగిందని తాత్కాలిక డ్రైవర్లను నియమకంతో అనేక ప్రమాదాలు జరిగాయని, రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఆర్టీసీ కార్మికులకు ఎన్నికలహామీ నెరవేర్చలేదని ఇకనైనా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని అంతేకాక రెండు పి.ఆర్.సి బకాయిలు విడుదల చేయాలన్నారు, ధనిక రాష్ట్రం అయిన తెలంగాణ ఆర్టీసీ కార్మికులపై చిన్న చూపు ఎందుకనీ పక్క రాష్ట్రం ఏపీలో చంద్రబాబు ఎన్నికల హామీ ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వ పరం చేశారని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి ్మ పథకం పెట్టి ఆర్టీసీ కండక్టర్ లు మహిళా కండక్టర్లకు డ్రైవర్లకు పనిభారం పెరిగిందని బస్సులో ప్రయాణికులు అధికమైనా 42 డిగ్రీల ఎండలో హైదరాబాదు లాంటి దూర ప్రాంతాలకు ఫ్రీ బస్సులో 8 గంటలు చేయాల్సిన పని 13 గంటలు చేస్తున్నప్పటికీ వారి శ్రమని గుర్తించకుండా సమ్మె నోటీసు ముందుగానే ఇచ్చినప్పటికీ సమ్మెలో దింపటం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దురదృష్టకరమని అన్నారు, ఆర్టీసీ యూనియన్లను రద్దు చేసిన కేసీఆర్ పరిస్థితి ఏమైందో మీకు తెలుసు. మీరు అదే తప్పు చేయకుండా ఆర్టీసీలో మళ్ళీ యూనియన్లను పునరుద్ధరింపజేయాలని, వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాలని ఆర్టీసీ కార్మిక ఉద్యోగుల న్యాయమైన కోరికలను 24 గంటల్లో పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని లేనిపక్షంలో టీడీపీ రాష్ట్ర పార్టీ ఆదేశాలతో కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలను ఉదృతం చేస్తామని టిఎన్టియుసి తరఫున ఆర్టీసీ కార్మిక ఉద్యోగుల సమ్మెకు పూర్తి మద్దతు ఇస్తున్నామని అన్నారు, వీరితోపాటు పెనుగొండ ఉపేందర్, నరసింహారావు, గంగవరపు అనంత కుమార్, మద్దినేని శ్రీనివాస్, తన్నీరు ప్రవీణ్, పొదిలి శ్రీను, షేక్ చాంద్ జానీ, తదితరులు ఉన్నారు.

## అనాధ శవనానికి అన్నం అంతక్రియలు

ఖమ్మం అర్బన్, ఏప్రిల్22(ప్రభాతవార్త):



అనాధ శవనానికి అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. వివరాలు వెళితే ఖమ్మం నగరంలోని పంపింగ్ వెల్ రోడ్డు ప్రాంతానికి చెందిన తిప్పర్తి రాజ్యం ఉర్దూ రాలు వయసు 65 సంవత్సరాలు గత రెండు సంవత్సరాలుగా పక్షవాతం వ్యాధితో మంచానికే పరిమితమై బాధపడుతూ ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల లో చికిత్స పొందుతూ ఈరోజు మృతిచెందగా మృతురాలికి సొంత ఇల్లు లేక భర్త కూడా మూడు సంవత్సరాలు మంచాన ఉండి మృతి చెందినాడు ఈమెకి కొడుకులు లేరు భర్త లేడు ఒక్కగానొక్క కూతురు తండ్రికి మూడు సంవత్సరాలు మంచానబడితే సేవలందించి ఇప్పుడు తల్లి కూడా గత రెండు సంవత్సరాలుగా మంచానికే పరిమితమైన తల్లికి సేవలు చేసినది సొంత ఇల్లు లేక పేదవారై అంత్యక్రియలు చేసుకోలేక అన్నం ఫౌండేషన్ ని పోలీసుల ద్వారా సంప్రదించగా వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, సమక్షంలో మార్చురి నుండి స్వాధీనం చేసుకొని కుటుంబ సభ్యులు, బజారు ప్రజల సమక్షంలో మృతదేహాన్ని తెల్ల వస్త్రంలో చుట్టి పూలు పూలదండలతో గౌరవించి బల్లేపల్లి వైకుంతధామానికి తరలించి సహన సంస్కారం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..
- పేదల గడప వద్దకే సంక్షేమ పథకాలుఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు కొనసాగింపు..
- ఖమ్మం నగరం 1వ, 59వ, 60వ డివిజన్‌ల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి ్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, గాంధీచౌక్,ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఖమ్మం నగరం 1వ, 59వ, 60వ డివిజన్‌లకు చెందిన (27) మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల గడప వద్దకే పథకాలను చేరవేస్తున్నామని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో ప్రారంభించిన మంచి పథకాలను నిలిపివేయకుండా కొనసాగిస్తున్నామని తెలిపారు. అదనంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల రూపాయలు రుణమాఫీ, రైతులకు ప్రతి ఎకరానికి ప్రతి పంటకు 6 వేల రైతు భరోసా, సన్న బియ్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయలు బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు.విద్య, ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఆపద సమయంలో పేదలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని, పేద పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు 20 నుంచి 25 ఎకరాల్లో 2500 మంది విద్యార్థులు చదివే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు చెప్పారు.ప్రస్తుతం ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తున్నాయని, ఈ ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని ఆపిందో చెప్పాలని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేసిందని, అయితే తమ ప్రభుత్వం తొలి దశలోనే సుమారు 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు. త్వరలో రెండో దశ ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందజేస్తామని, రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కల్పిస్తామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ చేయలేదని, ప్రజలు ప్రతిపక్షాల నిరాధార ఆరోపణలను గమనిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాలకు తగిన సమాధానం ఇచ్చి తమ ప్రభుత్వానికి మద్దతు తెలిపారని అన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని, ప్రజలు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి కోరారు.ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదల సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, అర్బన్ తహసీల్దార్ జయచందర్, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రవాణా వ్యవస్థకు నష్టం కలిగిస్తే తీవ్రమైన చర్యలు

- ప్రైవేట్ డ్రైవర్లు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

**పూర్తి రక్షణ కల్పిస్తాం : పోలీస్ కమిషనర్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సమ్మె నేపథ్యంలో ప్రభుత్వ, ప్రవేటు ఆస్తులకు, ప్రజా రవాణా వ్యవస్థకు (బస్సులు) నష్టం కలిగించడం తీవ్రమైన నేరమని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో ప్రైవేట్ డ్రైవర్లు ఆందోళన, భయపడాల్సిన అవసరం లేదని, పోలీసులు పూర్తిస్థాయిలో రక్షణ కల్పిస్తారని పేర్కొన్నారు.

## లెనిన్ పోరాట స్ఫూర్తితో ప్రజల విముక్తి కోసం పోరాడాలి

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు

**గుమ్మడి నరసయ్య పిలుపు**

ఖమ్మం టౌన్,ప్రభారవార్త,ఏప్రిల్ 22 :




ఇరాన్ పై ట్రంపు సామ్రాజ్యవాద యుద్ధాన్ని, మోడీ లొంగుబాటు విధానాన్ని వ్యతిరేకించుదామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో, మార్క్సిస్టు మహోపాధ్యాయులు, రష్యా ప్రధమ సోషలిస్టు రాజ్య స్థాపకులు వి ఐ లెనిన్ 156వ వర్ధంతి సభను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుర్రం అచ్చయ్య అధ్యక్షత వహించారు. గుమ్మడి నరసయ్య ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా గల దోపిడీ పీడన అణిచివేత వంచన వగైరా వివక్షతలకు గురవుతున్న వివిధ సెక్షన్లకు చెందిన కొట్లాదిమంది జనాలకు లేని దేశ కాలావధులు వాటి మరియు స్ఫూర్తి ప్రదాత, స్మరణీయుడైనాడన్నారు. లెనిన్ మరణించి 150 సంవత్సరాలు అవుతున్న శ్రామిక జనాల గుండెల్లో సజీవంగా నిలిచి ఉన్నారన్నారు. ప్రపంచంలో ఇంకా ఏ రూపంలో వివక్ష నిలిచి ఉన్న దానికి గురజే జనాల గుండెల్లో ఆయన నిలిచే ఉంటాడని అన్నారు. ప్రపంచంలో ప్రప్రధమ సోషలిస్టు రాజ్య స్థాపనగా మాత్రమే ఆయన ప్రాముఖ్యత పరిమితం కాదని సోషలిస్ట్ రాజ్యాన్ని కమ్యూనిస్టు రాజ్యాంగ తీర్చిదిద్దే ప్రయత్నంలో పలు అడుగులు ముందుకు వేశాడన్నారు. అసమానతలు లేని మానవులంతా సుఖా సంతోషాలతో వెలసిల్లేవకా నూతన సమాజం కోసం వారు అన్వేషించారు అన్నారు. సమ సమాజాన్ని ఏర్పరచడం కోసం ఎవరికి వారు రకరకాల సిద్ధాంతాలను ప్రతిపాదించారని, అయితే అవి ఏవి శాస్త్రీ ఆధారాల మీద నిలబడేవి కానందున ఆచరణ యోగ్యం కాక కేవలం ఊహాజనిత వాదాలయ్యాయని ఆయన అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిన్న చంద్రన్న మాట్లాడుతూ రష్యాలో అక్టోబర్ విప్ల విజయం ప్రపంచంలో జరిగిన విజయవంతమైన అన్ని విప్లవ పాటల కన్నా అతి తక్కువ రక్తపాతంతోనే విప్లవకారులకే ఆశ్చర్యం కలిగించేతగా సులువుగా విజయం సాధించగలిగిందని అన్నారు. మార్క్సిజాన్ని ఆచరిస్తూ లేని నిజంగా అభివృద్ధి చేశారని, మార్క్సిజం లెనినిజం ముఖ్య భూమిక పేదరికం పోవాలని, పెట్టుబడిదారీ వ్యవస్థ రద్దు కావాలని శ్రామిక ప్రజలు కార్మిక వర్గం సుఖశాంతులతో జీవించడానికి పరిస్థితులు అనుకూలంగా మార్చటానికి కార్మిక విప్లవాలు ఆవిర్భవించాయని, తీర్థ ప్రజలు కార్మిక వర్గం విప్లవ పోరాటాలలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఆదాని అంబానీలకు కట్టు బానిసలుగా మార్చడానికి కార్మిక చట్టాలను మారుస్తున్నారని, రైతాంగాన్ని వారి పంటలను కార్పొరేట్ వర్గాలకు దోచిపెడుతున్నారని, రైతాంగం ముందుకు పోయే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న ఉద్యమకారులపై నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ త్వరగా బెదిరింపు లేఖలు పంపటం, భయభ్రాంతులకు గురి చేయటం, భవిష్యత్తు ఉద్యమాలకు ప్రజలు భాగస్వాములు కాకుండా చేయటానికి పథక రచన చేస్తున్నారని ఆయన విమర్శించారు. భారతదేశంలో పేదరికం, దోపిడి, అసమానతలు పెరిగిపోతున్నాయని పాలకులు వాటిని పరిష్కరించడంలో విఫలమవుతున్నారని ఫలితంగా ప్రజా ఉద్యమాలు ఉద్భవిస్తున్నాయని ఆయన అన్నారు. 2026 మార్చి 31 నాటికి భారత దేశంలో నక్సలిజం పూర్తిగా తుడిచిపెడతామని మోడీ అమిత్ షా డెడ్ లైన్ విధించారని ఆయన నక్సలిజం అంతం కాలేదని, ఏమి చేయాలో తోచక బహిరంగ కార్యకలాపాల నెరవేస్తున్నటువంటి ఉద్యమకారులపై బెదిరింపు లేఖలు నోటీసులు పంపటం సరికాదని ఆయన అన్నారు. ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు,సివై పుల్లయ్య, జి రామయ్య, ఆవుల అశోకు,బందెల వెంకయ్య, ఆర్ శివలింగం, ఏ వెంకటరెడ్డి,మలీదు నాగేశ్వరరావు కమ్మ కోమటి నాగేశ్వరరావు సిహెచ్ శిరోమణి, టి ఝాన్సీ,పి శోభ, కే శ్రీనివాస్ లాల్ మియా, అజాద్ పాల్గొన్నారు.



## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: భాగం హేమంతరావు

**- సమ్మెకు సిపిఐ ప్రజాసంఘాల సంపూర్ణ మద్దతు**

**ప్రభాతవార్త గాంధీ చౌక్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ కార్మికులు చేస్తున్న సమ్మె పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణ స్పందించి ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆర్టీసీ కార్మికులకు కోరుతున్నారని ఆయన తెలియజేశారు. ఆర్టీసీ సమ్మెను పురస్కరించుకొని సిపిఐ, ఏఐటీయూసీ, ప్రజా సంఘాల కార్యకర్తలు బుధవారం అర్ధరాత్రి నుంచి ఖమ్మం బస్ డిపో వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు బస్సులు రాకపోకలను అడ్డుకున్నారు ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ 2019లో 52 రోజుల సమ్మె జరిగినప్పుడు సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చిందని అప్పుడు ఏ సమస్యలు పరిష్కారం కోసం కార్మికుల సమ్మె చేశారు ఇప్పుడు అదే సమస్యలు పరిష్కారానికి సమ్మె చేస్తున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను మేము అధికారంలోకి రాగానే చేపడుతామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు పక్కదారి పట్టించే ప్రయత్నం



చేస్తుందని హేమంతరావు ప్రశ్నించారు. ఆర్టీసీ కార్మికుల ది గొంతెమ్మ కోర్కెలు కావని, ప్రభుత్వ మహాలక్ష్మి ్మ పథకం పేరుతో ఇంత ప్రజా దారుణ పొందుతుంటే దాని వెనుక కార్మికుల కష్టం ఉందని పిఆర్సి అమలు కోసం 50 రోజుల క్రితం ఈ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని ఇప్పుడు మరో నాలుగు వారాలు సమయం కోరడమంటే కార్మికులను వచించటమేనని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం జరిగేంతవరకు సమ్మె కొనసాగుతుందని సమ్మెకు సిపిఐ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించి ఆందోళన పాల్గొంటుందని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం తక్షణ ఆర్టీసీ జేఏసీని చర్చలకు పిలవాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వంలో విలీనం, వీఆర్సి అమలు, వేతన సవరణ దళిత అంశాలను పరిష్కరించాలని హేమంతరావు కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోర్టు కళావతి, తోట రామాంజనేయులు, ఏఐటియుసి నాయకులు పిల్లి రమేష్, గాదె లక్ష్మీ ్మనారాయణ, మోహన్ రావు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రవీంద్ర పబ్లిక్ స్కూల్ 40వ వార్షికోత్సవం

**- సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఏప్రిల్ 22:**

మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ 40 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను మరింత శోభాయమానం చేశారు.విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు. సాంప్రదాయ నృత్యాలు, పాశ్చాత్య నృత్యాలు, నాటికలు, దేశభక్తి గేయాలతో కూడిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, విద్యార్థుల




ప్రతిభను వెలికి తీయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ముందుండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి ప్రోత్సహించారు. తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. మొత్తంగా రవీంద్ర పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా కొనసాగింది.

## కొనుగోలు కేంద్రాల్లో ఆందోళన చెందుతున్న రైతులు

**కల్లూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని ఐకెపి, డి సి ఎం ఎస్, సొసైటీల ఆధ్వర్యంలో గత 15 రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలు సుమారుగా 30 ప్రారంభించి కొనుగోలు మరిచిపోవడంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లో దాన్యం ఆరబోసి ప్రభుత్వం వైపు ఆకాశం వైపు ఎదురుచూపులతో కాయలు కాసి కన్నీరు కారుస్తున్నారు. 15 రోజుల క్రితం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు నేటికీ మిల్లులు అలాట్మెంట్ లేకపోవడం వల్ల రైతులు ఎంత కో కొంతకు దళారులకు అమ్మేస్తూ దళారులు పాలవుతూ ఉన్నారు. ఈ విధంగా ప్రైవేటు వ్యాపారులు గ్రామాలలో వ్యాపారస్తులను రైతులు ఆశ్రయిస్తూ కేవలం 1200కే రైతులు అమ్మేసుకుంటూ కన్నీరు పెడుతున్నారు. కనీసం



పెట్టుబడేనా వస్తుందని ఆలోచనతో ఉన్న ప్రభుత్వం కొనుగోలులో చేతులెత్తి ఉండటంతో పలు విమర్శలకు తావొస్తుంది. మండల పరిధిలోని చిన్న కోరుకొండి ,పెద్ద కోరుకొండి, చెన్నూరు, లింగాల, ముచ్చవరం ,చంద్రుపట్ల తదితర గ్రామాలలో ఇకనైనా కొనుగోలు చేస్తారని ఎదురు చూపులతో రైతులు దిగాలుగా కన్నీరుతో చూస్తున్నారు. కొంటానని చెప్పటం లేదు అసలు సమస్య ఏమిటని కూడా చెప్పకుండా ఉండటంతో రైతులు నిరుత్సాహంతో కన్నీరు పెడుతున్నారు.





## కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కాయకల్ప కార్యక్రమం

**కల్లూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**

కల్లూరు లోని సిహెచ్ చి ప్రాంతీయ వైద్యశాలలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణ పారిశుద్ధ్య కార్యక్రమాలు, సిబ్బంది పనితీరు, వైద్యుల పనితీరు,పరిశుభ్రత, రోగుల పట్ల వైద్య సిబ్బంది ప్రవర్తన ను పూర్తిస్థాయిలో పరిశీలించారు. ప్రాంగణంలో రోగుల కు అందిస్తున్న అందుతున్న సేవలను క్లీన్ అండ్ గ్రీన్ తదితర అంశాలపై పరిశీలించారు. పలు అంశాలపై స్పష్టంగా విపులంగా పరిశీలించి పూర్తి వివరాలను వారి వద్ద నుంచి తీసుకున్నారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం కు ఒకసారి ఈ కార్యక్రమం జరుగుతుందని ఆసుపత్రి ఆవరణ పనితీరు సిబ్బంది రోగులు పట్ల పరిశీలన అందిస్తున్న సేవలను పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి సమాధానాన్ని రప్పించారు. అదేవిధంగా రోగులు తో కూడా మాట్లాడారు



.ప్రతి సంవత్సరానికి ఒకసారి కాయకల్పకార్యక్రమం జరుగుతుందని వైద్యులు సూచించారు హైదరాబాదు నుంచి వచ్చిన ఈ బృందం సాయికిరణ్, స్వామి ప్రియదర్శని లు వారితోపాటు స్థానిక వైద్యులు రమేష్ నర్సులు ల్యాబ్ టెక్నీషియన్ పారిశుద్ధ్య సిబ్బంది లు పాల్గొన్నారు. ఈ పనితీరు ను బట్టి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం కాయకల్ప కార్యక్రమంలో భాగంగా మార్కులను బట్టి రూ. 15 లక్షలు అవార్డును అందిస్తుందని పేర్కొన్నారు.

## హై కోర్టు తీర్పుపైన ఎంపీ వద్దిరాజు హర్షం

**ఖమ్మం గాంధీచౌక్,ప్రభాతవార్త :**

కాళేశ్వరం సాగునీటి పథకానికి సంబంధించి పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు వెలువరించిన తీర్పును బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వాగతించారు.కమిషన్ నివేదికను ఆధారం చేసుకుని ఎటువంటి చర్యలు చేపట్టవద్దని హైకోర్టు స్పష్టం చేసిందని ఎంపీ రవిచంద్ర తన ప్రకటనలో పేర్కొన్నారు.కమిషన్ విచారణ సందర్భంగా ప్రాథమిక న్యాయ సూత్రాలు,నిబంధనలు పాటించలేదని హైకోర్టు తీర్పుపేర్కొన్నదని,దీంతో ఆ నివేదికకు చట్టబద్ధత లేదని తేటతెల్లమైందని ఆయన వివరించారు. ముఖ్యంగా సెక్షన్ 8 కింద సంబంధిత వ్యక్తులకు ఎలాంటి నోటీసులివ్వకుండా కేవలం ఆరోపణలు చేయడం సమంజసం కాదని హైకోర్టు స్పష్టం చేసిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు,మాజీ మంత్రి,బీఆర్ఎస్ఎల్పీ ఉప నేత తన్నీరు హరీష్ రావులపై రాజకీయంగా ఒత్తిడి తెచ్చే దురుద్దేశంతో ప్రభుత్వం కమిషన్‌లను అడ్డంపెట్టుకుని వేధింపులకు పాల్పడడం తీవ్ర అభ్యంతరకరమని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.తెలంగాణ జీవధారగా భావించే కాళేశ్వరం బహుళదశ సాగునీటి పథకంపై నిరాధారమైన కథలు ప్రచారం చేసి కేసీఆర్ గౌరవ ప్రతిష్టలను దెబ్బతీయాలనే కుయుక్తితో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రాజెక్టుకు చేపట్టవలసిన మరమ్మతులను సకాలంలో మొదలుపెట్టకుండా రెండున్నరేళ్లు ఆలస్యం చేసి,తప్పని పరిస్థితుల్లో ఇప్పుడు ప్రారంభించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కాళేశ్వరం విషయంలో కేసీఆర్, హరీష్ రావులపై చేసిన ఆరోపణలు నిరాధారమని హైకోర్టు తాజా తీర్పుతో స్పష్టమైందని, కాంగ్రెస్, బీజేపీల వైఖరిలో ఇప్పటికైనా మార్పు రావాలన్నారు.అంతిమంగా న్యాయం, ధర్మమే గెలుస్తుందనే విశ్వాసానికి హైకోర్టు తీర్పు ప్రబల నిదర్శనమని,పాలకులకిది చెంపపెట్టు వంటిదని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

## కాళేశ్వరం విషయంలో హైకోర్టు తీర్పు హర్షణీయం

**- హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు**

**- పిల్లర్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి**

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఏప్రిల్ 22:**



కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో హైకోర్టు బుధవారం వెల్లడించిన తీర్పు తో కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం చేస్తున్న కుట్ర తేట తెల్లమయిందని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల సాగునీటి, తాగునీటి అవసరాలను తీర్చిన ఒక మహత్తర నిర్మాణం మాత్రమే కాదని, రాష్ట్ర ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇంజినీర్లు,మేధావులు కూడా ఈ ప్రాజెక్టును ప్రశంసించారని,అలాంటి ప్రాజెక్టును బద్నాం చేయడానికి కొన్ని శక్తులు కుట్రపూరిత ప్రయత్నాలు చేశాయన్నారు.ఈ నేపథ్యంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంపై ,కేసీఆర్ పై మచ్చ వేసేందుకు వివిధ ఆరోపణలు తెరపైకి తీసుకువచ్చి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమీషన్ ఏర్పాటు చేయడం,ఆ కమీషన్ నివేదికను ఆధారంగా చేసుకుని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీబీఐ విచారణకు డిమాండ్ చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయన్నారు.అయితే, ఈ వ్యవహారంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రశంసనీయమని న్యాయస్థానం నిర్ణయాన్ని గౌరవిస్తూ,తెలంగాణ సమాజానికి, అలాగే కేసీఆర్ కు, హరీష్ రావు వంటి నాయకులపై చేసిన ఆరోపణలకు ప్రస్తుత ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలన్నారు.ఈ నేపథ్యంలో, హైకోర్టు తీర్పును గౌరవిస్తూ ప్రస్తుత ప్రభుత్వం, రైతాంగానికి ఎంతో ప్రయోజనం చేకూర్చిన, రికార్డు పంటల ఉత్పత్తిని పెంచిన,ప్రజల దాహార్తిని తీర్చిన మరియు ఎన్నో విధాలుగా తెలంగాణ అభివృద్ధిలో భాగంగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఇకనైనా బిజెపి మరియు కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరంపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని,ముమ్మాటికీ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు ప్రాణేశ్వరం అన్నారు.ఎవరెన్ని కుట్రలు చేసినా గత ప్రభుత్వ పనితీరు తో పోటీ పడలేక,ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లు అమలు చేయలేక చేతులెత్తి ఇటువంటి కుట్రలకు తెరలేపిన అంతిమంగా న్యాయమే గెలిచిందని,ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా సమస్యల మీద దృష్టి పెడితే మంచిదని, కుంగిన పిల్లర్ లను వెంటనే మరమ్మత్తులు చేపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.